# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 99 | మంగళవారం 8-04 -2025 | పేజీలు : 12 | వెల-6




# నంద్యాలలో స్టాంప్ వెండర్ల దందా..

## బ్లాక్ లో విచ్చలవిడిగా స్టాంప్ పేపర్లు అమ్మకాలు..

2లో

నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల కొరత ముసుగులో కొందరు స్టాంప్ వెండర్లు అడ్డంగా దోచేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయం సమీపంలో ( ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ లో ) కొందరు స్టాంప్ వెండర్లు బ్లాక్ లో స్టాంపులను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు బహిరంగంగానే వెలివెత్తుతున్నాయి. రూ.100 స్టాంప్ పేపర్ కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో రూ.300 నుంచి రూ. 400/- వరకు బ్లాక్ లో విక్రయిస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. రూ. 50/- స్టాంప్ పేపర్ ను రూ. 150 వరకు బ్లాక్ లో అమ్ముతున్నారు. రూ. 20-/ స్టాంప్ పేపర్ ను రూ. 100/- కు, రూ. 10/- స్టాంప్ పేపర్ ను రూ.60, 70/- లకు అధికంగా అమ్మి జేబులో నింపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో స్టాంప్ వెండర్లు ఇలాగనే అధిక ధరలకు స్టాంప్ పేపర్లను అమ్ముకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రతిరోజు జిల్లాలో అన్ని రకాల స్టాంప్ పేపర్లు వెయ్యికి పైగా బ్లాక్ లో విక్రయాలు( విక్రయిస్తున్నట్లు ) జరుగుతున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రతిరోజు ఇంత స్టాంప్ పేపర్ల దందా నడుస్తున్న సంబంధిత అధికారులకు సీమ కుట్టినట్టు కూడా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నంద్యాల ఏప్రిల్ 7 పల్లె వెలుగు**



**బ్లాక్ లో అనధికార రేట్లకు స్టాంప్ పేపర్లు..**
**రూ.100 స్టాంప్ పేపర్ 300 రూపాయలు పై మాటే..**
**జిల్లా కేంద్రంలో జోరుగా బ్లాక్ మార్కెట్..**
**ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న స్టాంప్ వెండర్లు..**
**జేబులు చిల్లు చేసుకుంటున్నా వినియోగదారులు..**
**మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు..**
**పట్టించుకోని జిల్లా స్థాయి అధికారులు..**





ప్రస్తుత సమాజంలో ఏ కొరత అయిన బ్లాక్ మార్కెట్ కు దారి తీస్తుంది. నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ విషయంలో అదే జరుగుతుంది. స్టాంపు పేపర్ల కొరత వల్ల స్టాపు వెండర్ల చేతి వాటానికి అంతులేకుండా పోయింది. ఒక్కో స్టాంప్ పేపర్ కు ఒక్కో రేటు కేటాయించి వారి జేబులు నింపుకుంటున్నారు. రూ.100 స్టాంప్ పేపర్ కు రూ.300/- కు పైగా వసూలు చేసి దండుకుంటున్నారు. స్టాంప్ పేపర్లను బ్లాక్ లో ఇష్ట రాజ్యాంగ విక్రయిస్తూ లక్షలు కూడా పెట్టుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు.. బనగానపల్లె, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, డోన్ తదితర ప్రాంతాలలో కూడా నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల ధర తమ ఇష్టానుసారంగా పెంచి అమ్ముకుంటున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.. జిల్లాలో సబ్ రిజిస్టార్ కార్యాలయాలు నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ ఆత్మకూరు, పాణ్యం బనగానపల్లె, నందికొట్కూర్, సిరివెళ్ళ, అవుకు, వెలుగోడు, కోవెలకుంట ప్యాపిలి తదితర మండలాలలో ఉన్నాయి. వీటి పరిధిలో రిజిస్ట్రేషన్లకు నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను వినియోగిస్తారు. అదేవిధంగా స్టాంప్ పేపర్ల అగ్రిమెంట్లపై లావాదేవీలు జోరుగా జరుగుతున్నాయి.






# అడవి తల్లికి బాటలు

మన్యం ప్రాంతాన్ని డోలీమోతల రహితంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడించారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలంలో జరిగిన 'అడవితల్లి బాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, నంద్యాల, కాకినాడ, ఏలూరు జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో రూ.1,005 కోట్లతో చేపట్టనున్న 373 రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగసభలో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. "రహదారులు లేక గిరిజన ప్రజలు పడుతున్న ఇబ్బందులను 2018లో పాడేరు, అరకులోయ ప్రాంతాల పర్యటనలో గమనించాను. వారి కష్టాలను తీర్చే శక్తి ఇవ్వాలని ఈనాడు దేవుడిని కోరుకున్నాను. ఇప్పటికి ఆ అవకాశం దక్కింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే గిరిజన ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి రూ.49 కోట్లు అడిగితే 24 గంటల్లోనే సీఎం చంద్రబాబు మంజూరు చేశారు.

-మిగతా2లో



**మాకు ఓట్లు వేయకపోయినా ప్రగతి చర్యలు**
**గిరిజన ప్రాంతాల్లో రోడ్లకు నిధులడిగితే 24 గంటల్లో 49 కోట్లు మంజూరుచేసిన సీఎం**
**వైసీపీ హయాంలో ఏపీలో కేవలం 92 కి.మీ.రోడ్లు**
**ఏడాదిలోనే 1,069 కి.మీ. రహదారులు నిర్మించాం**
**అరకులోయను పర్యాటకపరంగా అభివృద్ధి చేస్తాం**
**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడి**
**'అడవితల్లి బాట'లో 373 రోడ్ల పనులకు అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో శంకుస్థాపన**



# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

## అమరావతిలో 200 ఎకరాల్లో మెగా మెడిసిటీ

**ఖతార్ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు**
**105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీలు**
**పీపీపీ విధానంలో ఏర్పాటు చేస్తాం**
**ఆరోగ్యశ్రీ కేసుల్లో 50 శాతం వాటికే**
**ఆరోగ్య వివరాలతో హెల్త్ డిజీ లాకర్**
**26 నెలల్లో వర్చువల్ ఆస్పత్రులు**
**జూన్ 15న కుప్పంలో పైలట్ ప్రాజెక్టు: చంద్రబాబు**

-మిగతా2లో

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా తీర్చి దిద్దాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తున్నామని.. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రధానంగా 10 రకాల వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. "కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను పెట్టాలనే యోచనలో ఉంది. ఖతార్ ప్రభుత్వ సహకారంతో అమరావతిలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో మెగా గ్లోబల్ మెడిసిటీ ఏర్పాటుపై కేంద్రాన్ని సంప్రదించగా సుముఖత వ్యక్తం చేసింది. ఈ మెడిసిటీ కోసం 200 ఎకరాలు కేటాయించి.. అందులో 100 ఎకరాలు హెల్త్‌కేర్ సేవలకు, 40 ఎకరాలు నివాసాలకు, 20 ఎకరాలు వాణిజ్య అవసరాలకు, 20 ఎకరాలు సర్వీస్ జోన్‌కు వినియోగించుకునేలా విధానాలు రూపొందించాం. హెల్త్ టూరిజానికీ ఇది ఉపయోగపడుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. పతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం 175 నియోజకవర్గాలకు 70 చోట్లే మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ఉన్నాయన్నారు. మిగతా 105 నియోజకవర్గాల్లో

# నంద్యాలలో స్టాంప్ వెండర్ల దందా..

**స్టాంప్ పేపర్ల కొరత..** స్టాంప్ పేపర్ల కొరత నంద్యాల జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలో నాన్ జ్యుడిషియల్ స్టాంపు పేపర్ల కొరత కూడా ఎక్కువగా ఉంది. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో స్టాంప్ పేపర్ల కొరత ఉండడంతో క్రయ విక్రయదారులు, వినియోగదారులు, సామాన్య ప్రజలు ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. ఈ సమస్యను గమనించిన ప్రస్తుత ప్రభుత్వం ఎవరు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ఎప్పటికీ అప్పుడు అన్ని రకాల స్టాంపులను విడుదల చేస్తూ వస్తుంది. ఇదే అదునుగా భావించిన కొందరు స్టాంపు వెండర్లు తమకు తోచిన కాడికి దోచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయాలకు వారు పంపిన ఇండెంట్ ఆధారంగా వారికి స్టాంపులు అందజేసినట్టు జిల్లా స్థాయి అధికారులు ఒకవైపు చెబుతున్నప్పటికీ, జోరుగా బ్లాక్ దందా జరగడం ఏంటో తెలియడం లేదని ఓ విక్రయదారుడు నంద్యాల రిజిస్టార్ కార్యాలయం వద్ద వాపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. కొందరు స్టాంప్ వెండర్లు కావాలనే తమ వద్ద ఉన్న స్టాంప్ పేపర్లను బయటకు వదలడం లేదని విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

**స్టాంప్ పేపర్ల ప్రాముఖ్యత ఇది..** నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లకు ప్రస్తుత సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఆస్తి కొనుగోలు లేదా అమ్మకాలకు సంబంధించిన అన్ని విషయాలకు నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను వినియోగిస్తున్నారు. ఆస్తులకు సంబంధించిన అన్ని క్రయ, విక్రయాలన్ని స్టాంప్ పేపర్ల మీదనే జరుగుతున్నాయి. అగ్రిమెంట్లతో పాటు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ ల కొరకు స్టాంప్ పేపర్ లోనే వినియోగిస్తున్నారు. దీంతో స్టాంప్ పేపర్లకు డిమాండ్ అధికం అయింది. ఇదే అదునుగా భావించిన స్టాంపు వెండర్లు అందిన కాడికి దోసుకుంటున్నట్లు సమాచారం.

### పట్టించుకోని జిల్లా స్థాయి అధికారులు..

నంద్యాల జిల్లా కేంద్రంలోనే స్టాంప్ పేపర్లను స్టాంప్ వెండర్లు అధిక రేట్లకు అమ్ముతున్నప్పటికీ జిల్లా కేంద్రంలోని అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అవినీతి ఆరోపణలు, విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. తిలో పాపం



తల పిడికెడు అనే రీతిలో ఈ స్టాంప్ పేపర్ల దందా నంద్యాల జిల్లా కేంద్రంలో నడుస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లా కేంద్రంలోని అవినీతి స్టాంప్ వెండర్ల పై అధికారులు దాడులు చేయడం శూన్యమనే విషయం ప్రజల నుంచి వస్తున్న వినికిడి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ స్టాంపు వెండర్ల విచ్చలవిడి వసూళ్లను అరికట్టాలని పలువురు ప్రజలు, విక్రయదారులు కోరుతున్నారు.

# అడవి తల్లికి బాటలు

వాటితో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని రెండు గ్రామాలకు పక్కా తారురోడ్లు వేశారు. ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోంది." అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఈ ప్రాంతంలో తమకు ఓట్లు వేయకపోయినా.. గిరిజనుల కోసం రోడ్లు వేస్తున్నామని వ్యాఖ్యానించారు. పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాలను ఉద్దేశించి ఆయనీ వ్యాఖ్యలు చేశారు. "అరకులోయ (వైసీపీ) ఎంపీ, ఎమ్మెల్యేలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాం. రాజకీయంగా భిన్నమైన భావాలుంటాయి. అంతమాత్రాన ఎవరూ శత్రువులు కాదు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సమష్టిగా పనిచేయాలి" అని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో కేవలం 92 కిలోమీటర్ల రోడ్డు వేయగా, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500 కోట్లతో 1,069 కిమీ రహదారులు నిర్మించిందన్నారు. వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయని, తాము వచ్చాక 13,326 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరుచేశామని వివరించారు. ఈ ఏడాది 1,077 గిరిజన గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, మిగిలిన గ్రామాలకు కూడా రానున్న రోజుల్లో రోడ్లు వేస్తామని తెలిపారు. కూటమి 15 ఏళ్లు పాలిస్తేనే రాష్ట్రం సంపూర?ంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అన్నివిధాలా చితికిపోయిన రాష్ట్రాన్ని ఆర్థికంగా సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మన్యంలో (పాడేరు, అరకునియోజకవర్గాలు) కూటమి జెండా ఎగురవేయాలని కోరారు.

**అడవి బిడ్డలతో పవన్ మమేకం** అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ విశాఖపట్నం నుంచి నేరుగా చాపరాయి ప్రాంతానికి చేరుకున్నారు. చాపరాయి గెడ్డ మీదుగా సుమారు కిలోమీటరు రోడ్డుమార్గంలో కలినడకన పెదపాడు చేరుకున్నారు. స్థానిక గిరిజనులు థింసా నృత్యాలు, డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామానికి తీసుకువెళ్లారు. పూలమాల వేసి, తిలకం దిద్ది గిరిజన మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన సీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. పోషకాహార కిట్లు అందజేశారు. ప్రాథ?మిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకయ్యారు. గిరిజనులు మాట్లాడే కోందు, కువిల భాషల గురించి అడిగి తెలుసుకున్నారు. కువి భాషలోని పదాలను తెలుగులో రాయించుకుని సరదాగా సంభాషించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటి, విత్తనాల ప్రదర్శనను తిలకించారు. ఒక వృద్ధురాలు అందించిన అడ్డాకులతో తయారుచేసిన టోపీని పవన్‌కల్యాణ్ ధరించారు.

**ట్రాఫిక్‌తో పరీక్ష రాయలేకపోయాం: విద్యార్థులు** పవన్‌కల్యాణ్ పర్యటన సందరరేగా పోలీసులు విధించిన ఆంక్షలతో జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాయలేకపోయామని విశాఖజిల్లా పెందుర్తికి చెందిన 23 మంది విద్యార్థులు తెలిపారు. పవన్ కాన్వాయ్ రోడ్డుమార్గంలో పెందుర్తిమీదుగా వెళ్లింది. ఆ మార్గంలోనే తమ పరీక్షా కేంద్రం ఉండటంతో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయామని, రెండు నిమిషాలు ఆలస్యంగా వెళ్లిన తమను నిర్వాహకులు పరీక్ష రాయనీయలేదన్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్‌కల్యాణ్, వాస్తవం ఏమిటనేది విచారణ జరపాలని ఆదేశించారు. అయితే, ట్రాఫిక్ ఆంక్షల కారణంగా జేఈఈ మెయిన్స్ రాయాల్సిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదని వెస్ట్ ఏసీపీ పృథ్వీతేజ్ తెలిపారు.

**వెయ్యి కోట్లతో అడవితల్లి బాట** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో 'అడవి తల్లి'కి బాటలు పడుతున్నాయి. గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు వేసే పరిస్థితి ఉండేది కాదు. ఏజెన్సీ ప్రాంతాల్లో నడక దారులు తప్ప వేరే గత్యంతరం లేకపోయేది. కేంద్ర ప్రభుత్వ చర్యల వల్ల నక్సల్ బెడద తగ్గినప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసింది. దీంతో ప్రతి రోజూ ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీమోతలు వార్తల్లోకెక్కుతూ ఉండేవి. కేంద్రం పీఎం-జన్మాన్ కింద మంజూరుచేసిన రూ.555 కోట్లను గత వైసీపీ సర్కారు పెద్దగా వినియోగించుకోలేకపోయింది. ఈ పథకం కింద రూ.80 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయి. కూటమి సర్కార్ వచ్చిన తర్వాత ఏజెన్సీలో రహదారుల నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. పీఎం-జన్మాన్ నిధులతో రూ.555 కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. డోలీ మోతలున్న పర్టికులర్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్(పీవీటీజీ) ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయి. దీంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.400 కోట్లు సమకూర్చగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రూ.50 కోట్లు మంజూరు చేసింది. వెరసి మొత్తం ఏజెన్సీ ప్రాంతంలో రూ.1000 కోట్లతో 'అడవి తల్లికి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

పీపీపీ విధానంలో నిర్మిస్తామని, అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసుల్లో 50 శాతం వీటికే రిఫర్ చేసి నిలబడేలా చూస్తామని, వీటి నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయిస్తామని వివరించారు. "ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో 88్ని మందికి హెల్త్ అకౌంట్లు రూపొందించాం. వర్చువల్ ఆస్పత్రులను రాష్ట్రవ్యాప్తంగా తీసుకురావాలన్న లక్ష్యంతో కుప్పం నియోజకవర్గంలోని 5 మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు. జూన్ 15న దీనిని ప్రారంభిస్తామన్నారు. "26 నెలల్లో ఈ వర్చువల్ ఆస్పత్రులను పూర్తి చేస్తాం. ప్రతి ఒక్కరి హెల్త్ రికార్డులను డిజిటల్ లాకర్‌లో పెడతాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటి వద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు" అని వివరించారు. "ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ముందుకెళ్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున న్యూట్రిఫుల్ యాప్‌ను డెవలప్ చేశారు. ప్రస్తుతం 4 లక్షల మంది దీనిని అనుసరిస్తున్నారు" అన్నారు.

**సీఎం చెప్పిన ఆరోగ్య సూత్రాలు** పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లు.. ఆరోగ్యం అంశాన్ని కూడా ఒక సబ్జెక్టుగా పెట్టాలన్న ఆలోచన ఉందని చంద్రబాబు చెప్పారు. ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం, ప్రాణాయామం చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. 'నలుగురు ఉన్న కుటుంబంలో వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి' అని తెలిపారు. రోజూ అరగంట నడవడం, దైవ చింతనలో గడపడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందన్నారు. పొగాకు, డ్రగ్స్, అల్కహాల్‌ను దూరం పెడితే కేన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయని చెప్పారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడి బియ్యం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు.

**వైద్యసేవలు మెరుగు** గత మూడు నెలల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింత పెరిగింది. అయితే పరిశుభ్రతపై పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించిన ఆర్టీజీఎస్ ఆ వివరాలను సోమవారం విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి 27, ఫిబ్రవరి 7, మార్చి 5న, తాజాగా సోమవారం సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. తాజా సర్వేలో ప్రజాభిప్రాయం 78.13 శాతానికి పెరిగిందని ఆర్టీజీఎస్ వెల్లడించింది. డాక్టర్ రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 18.65శాతం పెరిగిందని పేర్కొంది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా వైద్యసేవలపై ప్రజల్లో సానుకూలత పెరిగిందని ఆర్టీజీఎస్ వెల్లడించింది.

# నిరవాడలో వైభవంగా సీతారాముల కళ్యాణం..!








**పాణ్యం మండలం ప్రతినిధి:: ఏప్రిల్ 7పల్లె వెలుగు** పాణ్యం మండలం నిరవాడ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో యం.రామక ృష?, గ్రామ పెద్దలు, ప్రజలు, అర్చకులు ఉదయం శ్రీ స్వామి వార్లకు అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, అనంతరం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూక అమరసింహ రెడ్డి, మన్నం నాగిరెడ్డి, రమణారెడ్డి, ఆత్మకూరు ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు నారాయణరెడ్డి, కాశిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చేడం నాగ సురేష్, నిరవాడ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమా అన్న మాటకు చట్టబద్ధమా అనే అర్థం తీసుకుంటే ద్వితీయ వివాహం న్యాయమనే చెప్పాలి.



**మంత్రాలయం ఏప్రిల్07 పల్లె వెలుగు (ప్రతినిధి)**
న్యాయమా అన్న మాటకు ధర్మమా అని అర్థం తీసుకుంటే ధర్మాధర్మ విచక్షణ చేయడానికి మనమెంతటివారము? అయినా ఈప్రశ్న స్వర్గీయ ఎన్టీ రామారావుగారి విషయంలో మాత్రమే ఎందుకు వేయబడుతున్నది? ఎందరో మగవారు మలి వయసులో ద్వితీయం చేసుకున్నవారు ఉన్నారు. అనేక కారణాలవల్ల పిల్లల వద్ద ఉండటం సాధ్యం కాదు. ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు కదా. తిండి గడవడానికి ద్వితీయ వివాహం చేసుకుంటారు. అలా వివాహం చేసుకున్న స్త్రీలు కూడా సాధారణంగా పేదవారై ఉంటారు. ఆమె వండి పెడుతుంది, ఈయన ఆమెకు తిండి పెడతాడు. ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఇంకొక లాభం కూడా చూపిస్తారు. ఆయన మరణించిన తర్వాత ఆమెకు ప్రభుత్వం పెన్షన్ ఇస్తుంది. అందరికీ లాభం కలిగే ప్రక్రియ. పిల్లలు కూడా తండ్రికి జీవితం సుఖంగా గడుస్తోంది లే అనే సంతోషిస్తారు. అలా కానిచోట్ల ఏమవుతుంది? తల్లి మరణించాక తండ్రి వివాహం చేసుకోవడం ఆ ఇంటి ఆడపిల్లలకు ఇష్టం లేదు. మనకి ఇక పుట్టిల్లు లేదు అని వారు చాలా దుఃఖించారు. అయినప్పటికీ ఆయన వివాహం చేసుకున్నాడు. ఆయన బతుకు బాగానే గడిచింది కానీ ఆడపిల్లలకే అంత సుఖంగా జీవితాలు గడవలేదు. వృద్ధాప్యంలో తిండి గడవడానికి వివాహం చేసుకుంటారు. యవ్వనంలోనే దురదృష్టవశాత్తు భార్య పోతే ద్వితీయం చేసుకునే పురుషులు కోకొల్లలు. ప్రథమ భార్య సంతానాన్ని తన పిల్లల వలెనే పెంచాలి అనే నియమం పెట్టి వివాహం చేసుకున్న మగవారు ఉన్నారు. అటువంటి మగవారు చేసే పనిలో తప్పు లేదని అనిపిస్తుంది. అలాకాకుండా మొదటి భార్య పిల్లలను తల్లికో అత్తగారికో అప్ప చెప్పేసి రెండో పెళ్లి చేసుకుని కొత్త పెళ్లి కొడుకు వలెనే హాయిగా సుఖపడే మగవారు ఉన్నారు. ఇది చాలా అన్యాయం కదా అని అనిపిస్తుంది. తండ్రి ఉండి అనాథలుగా బతకడం ఆ పిల్లలకి ఎంత బాధ కలిగిస్తుంది? మొదటి భార్య మరణించాక కొంతకాలమైనా ఆగకుండా వివాహం చేసుకునే మగవారు ఉన్నారు. ఇంకా కొంత పచ్చిగా చెప్పాలంటే భార్య మరణించిన రాత్రి సానివాడకు వెళ్ళిన వారు కూడా ఉన్నారు. కేవలం తృతీయ పురుషార్థమే ముఖ్యం అనుకోవడం ఎప్పటికైనా న్యాయం, ధర్మం అని అనగలమా? యవ్వనంలోనే భార్య మరణించినా ద్వితీయం మాట తలపెట్టనే పెట్టని పురుషులు ఉన్నారు. నాకు భార్య రావచ్చు కానీ నా పిల్లలకు తల్లి రాదు అని వివాహం మానేసిన వారున్నారు. ఏకపత్నీ వ్రతం పాటిస్తూ శ్రీరామచంద్రుని దారిలో నడిచిన పురుషులందరికీ శతకోటి నమస్కారాలు.

# ప్రపంచం ఆరోగ్యం దినోత్సవ ర్యాలీ




**అనంతపురం ఏప్రిల్ 7పల్లె వెలుగు** ఆరోగ్య మే మహా భాగ్యం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి జెండా ఊపి,ప్రారంభించారు. ఈ ర్యాలీ ని వైద్య శాఖ కార్యలయం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరుకు కొనసాగి, తిరిగి వైద్య కార్యాలయం ముందు కూడలిలో మానవహారం తో ముగిసింది.

# దేవా రాజుకు అన్నీ ఇచ్చావు నాకు కూడా ఏదైనా ఇవ్వు



**మంత్రాలయం ఏప్రిల్07 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఒకప్పుడు ఒక రాజు ఉండేవాడు. అతను గుడికి వెళ్ళినప్పుడు , ఎడమ మరియు కుడి వైపున ఇద్దరు బిచ్చగాళ్ళు కూర్చుని ఉండేవారు. కుడి వైపున ఉన్నవాడు ఓదేవా నువ్వు రాజుకు చాలా ఇచ్చావు, నాకు కూడా ఏదైనా ఇవ్వు! అని అడిగేవాడు. అప్పుడు ఎడమ వైపున ఉన్నవాడు ఓరాజా! దేవుడు నీకు చాలా ఇచ్చాడు, నాకు కూడా ఏదైనా ఇవ్వు! అని అడిగేవాడు. ఒక రోజు రాజు తన మంత్రిని పిలిచి, ఆలయం యొక్క కుడి వైపున కూర్చున్న బిచ్చగాడు ఎల్లప్పుడూ దేవుని నుండి అడుగుతాడు ఎడమ వైపున కూర్చున్నవాడు ఎల్లప్పుడూ నన్ను అడుగుతాడు, కాబట్టి నువ్వు ఇలా చేయి, ఒక పెద్ద పాత్రలో పాయసం నింపి అందులో బంగారు నాణెం వేయండి. దానిని కుండలో వేసి అతనికి ఇవ్వండి. మంత్రి కూడా అలాగే చేశాడు. ఇప్పుడు ఆబిచ్చగాడు సంతోషంగా పాయసం తింటూ, మరొక బిచ్చగాడిని ఆటపట్టిస్తూ హుదేవుడు ఇస్తాడు అని అన్నావు, ఇప్పుడు దేవుడు నీకు పాయసం ఇచ్చాడా అని పాయసం తిన్నాడు. అతని కడుపు నిండిపోయింది, కాబట్టి అతను మిగిలిన పాయసాన్ని పాత్రను మరొక బిచ్చగాడికి ఇచ్చి తీసుకో, నువ్వు కూడా తిను, అని అన్నాడు. ఒక రోజు రాజు వచ్చినప్పుడు, అతని ఎడమ వైపున ఉన్న బిచ్చగాడు అలానే ఉన్నట్టు చూశాడు. కానీ అతని కుడి వైపున ఉన్నవాడు కనిపించడం లేదు. రాజు ఆశ్చర్యపోయి అతనిని అడిగాడు నీకు పాయసం పాత్ర అందలేదా? బిచ్చగాడు అవును, నాకు అందింది, అది ఎంత రుచికరమైన పాయసం, నేను దానిని కడుపు నిండా తిన్నాను! నేను కడుపు నిండిన తర్వాత, ఇక్కడ కూర్చున్న మరొక బిచ్చగాడికి ఇచ్చి మూరు?డు ఎప్పుడూ దేవుడు ఇస్తాడు, దేవుడు ఇస్తాడు అని చెబుతూనే ఉంటాడు, దానిని తీసుకొని తినమన్నాను అన్నాడు. రాజు నవ్వుతూ అన్నాడు- ఖచ్చితంగా, దేవుడే అతనికి దానిని ఇచ్చాడు!

# 'భారతదేశ ప్రధాని సతీమణి చిన్న పెన్షన్‌తో జీవిస్తుందట'.



**మంత్రాలయం ఏప్రిల్07 పల్లె వెలుగు (ప్రతినిధి)** భారతప్రధాని మోదీసతీమణి చిన్న పెన్షన్ తో జీవిస్తోందట. ఆమె తనప్రార్థన పుస్తకంలో తనభర్త యొక్క చిన్నఫోటోను ఉంచుకుందట మరియు చాలా గంటలు ఏకాంతంలో గడుపుతుందట. నేను ఉదయం 5 గంటలకు నిద్రలేస్తాను, నేను ఇంట్లో ప్రార్థిస్తాను. నేను గుడికి వెళ్తాను. నాజీవితం ఇప్పుడు ప్రార్థనలో గడిచిపోయింది. అని ఆమె చెప్పిందట. ఆమె అప్పుడప్పుడు డిప్రెషన్‌కు లోనౌతూ ఉంటుందని ఆమె సోదరుడు చెప్పడంగమనార్హం. ఆమె నిరుత్సాహానికి గురైనప్పుడు, మేము ఆమె మానసిక స్థితిని పెంచడానికి ప్రయత్నిస్తామని ఆమె సోదరుడు చెప్పిపట్లు సమాచారం. 'ఉదయం త్వరలో వస్తుంది' అని ఆమె సోదరుడు చెప్పేవాడట. మోదీ త్వరలో ఆమెకు కాల్ చేస్తాడని అక్కడివారు ఆమెకు చెప్పడానికి ప్రయత్నించారట. మోదీ ఆమెను తన వద్దకు పిలుచుకుంటాడని ఆమెకు పూర్తి నమ్మకం ఉందట.

## 'పానికన్' గా ఉండొద్దు: ట్రంప్ ఆసక్తికర ట్వీట్

రెండో పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు.

# హెలిప్యాడ్ వద్ద భద్రత సిబ్బంది విస్తృత తనిఖీలు

**రామగిరి శ్రీ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 7 పల్లె వెలుగు** రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి లో దారుణ హత్య కు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైసీపీ అధినేత వైస్ జగన్ ఈ నెల 8 వ తేదిన పరామర్శించన్నారు. ఉదయం 10.00 గంటలకు రామగిరి మండలం కుంటిమది వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు ఆయన చారుకొంటారు. అక్కడినుంచి పాపిరెడ్డి పల్లి కి బయలు దేరుతారు. ఈ నేపథ్యంలో మంగళవారం హెలిపాడ్ వద్ద భద్రత సిబ్బంది పరిశీంచారు.



# భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేసిన శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి దంపతులు.



**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 07 పల్లె వెలుగు** శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆదివారం భక్తులకు వడపప్పు పానకంను శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఆయన సతీమణి సింధు పంపిణీ చేశారు. నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి, సింధు సొంత ఖర్చులతో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. సుమారుగా 1500 మందికి ప్రసాదాన్ని షేక్షావలి రెడ్డి దంపతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం శ్రీరాముడు ఈ భూమి మీద అవతరించాడని గుర్తు చేశారు. కళ్యాణ సమయంలో సీతారాముల సాక్షిగా వధూవరులు పెళ్లిళ్లు చేసుకొంటారంటే ఆయన మహిమను అర్థం చేసుకోవచ్చని చెప్పారు ప్రతి ఒక్కరికి శ్రీరాముడు సీతాదేవి ఆదర్శ దంపతులని అన్నారు. శ్రీరామనవమి రోజున ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు."

# కోడుమూరులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



## తల్లి ఆరోగ్యమే బిడ్డకి శ్రీరామరక్ష జిల్లా సంచార చికిత్స ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘు

**కర్నూలు పల్లె వెలుగు**.....సోమవారం కోడుమూరు పట్టణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భగా జిల్లా సంచార చికిత్స ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘు అధ్యక్షతన కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీమంతు మాదన్న ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రాముఖ్యత నిస్తూ ఆరోగ్యకరమైన ప్రారంభయఆశాజనక మైన భవిష్యత్తు అనే పిలుపు నిచ్చిందని తెలిపారు. ప్రతి మహిళ గర్భ తో ఉన్నప్పుడూ కనీసం నాలుగు సార్లు ఆసుపత్రిలో నిపుణులతో పరీక్ష చేయించుకోవాలి,కనీసం 3 సార్లు స్కానింగ్ చేయించుకోవాలి బిడ్డకు ఏమైనా అవయ లోపాల ఉన్నాయా,బిడ్డ సరిగ్గా పెరుగుతుందా లేదా చూడాలి, 90 శాతం తల్లుల మరణాలు నివారించదగ్గవే ఉంటాయి,వారికి రక్తపోటు,శరీరం బలహీనంగా ఉండడము,బలమైన ఆహారము తీసుకోకపోవడము ప్రధాన సమస్యలుగా ఉంటాయి,అవన్నీ ముందస్తుగానే గుర్తిస్తే ఖచ్చితంగా నివారించవచ్చును,ప్రసవం కూడా శిక్షణ తీసుకున్న వైద్యులతో ఆసుపత్రిలో జరిగేలా చూసుకోవాలి, ఎ%శీ%దుకంటే ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం జరగకుండా,మాయ గర్భసంచిలోనే ఉండిపోకుండా , బిడ్డకు ఇనొక్షన్లు సోకకుండా యాంటీబయటిక్స్ ఇచ్చే వీలు%శీ%టుంది ,బిడ్డ పుట్టక 2 సంవత్సరముల వరకు కొన్ని టీకాలు,ఐదు సంవత్సరాలకి కొన్ని టీకాలు ఇవ్వవలసి



ఉంటుంది,బిడ్డ పుట్టక ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను,రెండు సమవత్సరాల వరకు తల్లిపాలతో పాటు ఇతర ఆహార పదార్థాలను ఇవ్వవలసి ఉంటుంది, ఇవన్నీ చేస్తే కచ్చితంగా తల్లి మరియు బిడ్డల మరణాలకు నివారించేందుకు తోడ్పడుతాయని తెలివినారు. ఆ తర్వాత కోడుమూరు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప హెల్త్ సూపర్వైజర్స్ కె .కమాల్ సాహెబ్, ఉమాబాయి , ప్రొజెక్టనిస్ట్ ఖలీల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ విజేత గురు రాజా స్కూల్ సిబ్బంది జట్టు



## -బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు** ):నంద్యాల లయన్స్ క్లబ్, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్టాఫ్ జట్టుకు మధ్య ఆదివారం రాత్రి ఫ్లడ్ లైట్స్ లో జరిగిన క్రికెట్ పోటీలలో గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ జట్టు విజేతగా నిలిచి ఫ్రెండ్ షిప్ కప్ ట్రోఫీ కైవసం చేసుకుంది.జట్టుకు 10 ఓవర్ల చొప్పున జరిగిన మూడు మ్యాచ్ లలో కూడా గురు రాజా జట్టు విజేతగా నిలవడం విశేషం. ప్రారంభ మ్యాచ్ లో 5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయానికి కావలసిన 66 పరుగులు సాధించి గురురాజా మ్యాచ్ గెలుచుకుంది.రెండో మ్యాచ్ లో లయన్స్ క్లబ్ 10 ఓవర్లలో 125 పరుగులు చేయగా గురురాజా 8 ఓవర్లలో విజయానికి కావలసిన పరుగులు సాధించింది. చివరి మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన గురు రాజా 127 పరుగులు సాధించగా లయన్స్ క్లబ్ 102 పరుగులు మాత్రమే చేయడంతో గురు రాజా జట్టు మూడో మ్యాచ్ 25 పరుగుల తేడాతో గెలుచుకుంది.టోర్నమెంట్ ముగిశాక జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత గురు రాజా జట్టు షావలి రెడ్డి కి ఫ్రెండ్షిప్ కప్ ట్రోఫీ, రన్నర్స్ గా నిలిచిన లయన్స్ క్లబ్ కెప్టెన్ మనోహర రెడ్డికి రన్నర్స్ కప్ అందించి అభినందించారు. మూడు మ్యాచ్ లలో కలిపి 115



పరుగులు సాధించిన షావలి రెడ్డి బెస్ట్ బ్యాట్స్ మన్ గా, మూడు వికెట్లు సాధించి చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసిన చంద్రమౌళీశ్వర రెడ్డి బెస్ట్ బౌలర్ గా జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ ఈ విధమైన క్రీడా పోటీలు ఉల్లాసం కలిగించి వృత్తి,ఉద్యోగాలలో మరింత మెరుగ్గా రాణించటానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రెండు జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను హరించే వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును తక్షణమే రద్దు చేయాలి.



## రాజ్యాంగ, ప్రజాస్వామ్యాన్ని - లౌకిక వ్యవస్థను పరిరక్షించుకుందాం. దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం. మైనారిటీలకు వ్యతిరేకంగా మద్దతు తెలిపి నట్టేట ముంచిన ప్రాంతీయ పార్టీలు.

**బేతంచెర్ల ఏప్రిల్ 7( పల్లె వెలుగు ).** సీపీఐ, సిపిఎం, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను పరిరక్షించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును పార్లమెంటులో, రాజ్యసభలో,ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు, సీపీఐ మండల కార్యదర్శి ఎన్నా భార్గవ్ అధ్యక్షత నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, మైనారిటీ నాయకులు పిట్టల జాకీర్ హుస్సేన్, నజీర్, ముల్లా సయ్యద్, యువ నాయకులు కమల్, ఆరిఫ్ ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలోని ముస్లిం మైనారిటీల ప్రజలను,వారి హక్కులను కాలరాస్తూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు, జాతి, మతం, కులం, లింగ బేధాలు లేకుండా చూడవలసిన ప్రభుత్వాలే మైనారిటీ ప్రజలను, వారి ఆస్తులను టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా,సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా, పార్లమెంటులో ఏకపక్ష ధోరణితో, వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును ఆమోదించడం అంటే,రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలైన స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సెక్యులరిజం, సోషలిస్టు, లౌకిక వ్యవస్థకు విఘాతం అని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లులో హక్కులపై యజమాయిషిని, ముస్లిమేతర సభ్యులకు అవకాశం ఇవ్వటం అంటే, పూర్తిగా మత స్వేఛను కాలరాయటం తప్ప మరొకటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాజంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులందరూ, అన్నదమ్ముల్లా కలిసి ఉన్న వారిని విడగొట్టి, మతాల మధ్య, ప్రాంతాల మధ్య, బాషల మధ్య



చిచ్చుపెట్టి విభజించు- పాలించు రాజకీయాలు చేస్తూ, దేశాన్ని నివురు గప్పిన నిప్పులాగా తయారు చేశారన్నారు.మైనారిటీ ప్రజలకు అన్యాయం జరగకుండా, మత విశ్వాసాలకు విఘాతం కలగకుండా, ఆస్తులకు భంగం వాటిల్లకుండా చూస్తామని, మావి సెక్యులర్ పార్టీలని నమ్మించి, ఓట్లు వేయించుకున్న ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్సిపి పార్టీలు, నరేంద్ర మోడీకి మోకరిల్లి బిల్లుకు మద్దతు ఇవ్వడం నీతిమాలిన చర్యగా అభివరి?ంచారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకాతిరుమలేష్, డి.దస్తగిరి పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఎం మండల నాయకులు కలాం, వెంకటరాముడు, నాగేశ్వరరావు, శ్రీను, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు ప్రదీప్, ఎల్లకృష?, మారుతీ, ముస్లిం మైనారిటీ నాయకులు, గోకారి షరీఫ్,హయత్, ఆరిఫ్, హిమాయత్, కరీముల్లా, ఇబ్రహీం, ఇస్మాయిల్, మాబుసా, మైముద్,మక్బుల్,దర్గా మాబు, ఫ్రూట్స్ మా భాష, షబ్బీర్, హుస్సేన్, సోడా జాకీర్, జబీవుల్లా, దాదా ఖలీందర్, హనీఫ్, గౌస్, మద్దిలేటి స్వామి మరియు ముస్లిం మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు: చంద్రబాబుపై జగన్ విమర్శలు

ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని మండిపడ్డారు. ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఆక్వా రంగంపై పడుతోందని, కేంద్రం చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై జగన్ స్పందించారు. రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగన్ నిలదీశారు. ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? అని విమర్శనాస్త్రాలు సంధించారు. "100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం.

# జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం



**మంత్రాలయం ఏప్రిల్07 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఒకప్పుడు వాతాపి, ఇల్వలుడు అనే క్రూరమైన రాక్షసులు ఇద్దరు ఉండేవారు. వాళ్ళు చాలా బలవంతులు. వాళ్ళు బ్రాహ్మణులను చంపి తింటూ ఉండేవారు. బ్రాహ్మణులను చంపటానికి వారు ఒక ప్రత్యేకమైన మార్గం ఎంచుకున్నారు. ప్రతిరోజూ ఇల్వలుడు బ్రాహ్మణ రూపం ధరించి తద్దినానికి భోక్తలుగా రమ్మన్నట్లుగా ఒక నిర్దిష్టమైన భాషలో బ్రాహ్మణులను ఆహ్వానిస్తుండేవాడు.వాతాపి మేక రూపం ధరించేవాడు. ఆమేక మాంసం బ్రాహ్మణులకు శ్రాద్ధ భోజనంగా వడ్డించేవాడు ఇల్వలుడు. ఆ భోజనం బ్రాహ్మణులు ఆరగించిన వెంటనే వాతాపీ బయటకురా ! అని అరిచేవాడు ఇల్వలుడు. అప్పుడు బ్రాహ్మణుల పొట్టలు బద్దలు కొట్టుకొంటూ వాతాపి బయటకు వచ్చేవాడు. ఆవిధంగా ఎన్నో వేలమంది బ్రాహ్మణుల బ్రతుకులు బుగ్గిపాలు చేసారు సోదరులిద్దరూ. ఈ విషయం అగస్త్య మహామునికి తెలిసి స్వయంగా ఆయనే ఒక రోజు భోక్తగా వెళ్ళాడు. ఎప్పటిలాగే వాతాపి ఆహార రూపంలో అగస్త్యుడి కడుపులోకి వెళ్ళాడు.. రోజుటిలాగే ఇల్వలుడు అరిచాడు వాతాపీ బయటకురా అని... అగస్త్య మహర్షి నవ్వుతూ "ఇంకెక్కడి వాతాపి వాడేప్పుడో నాకడుపులో జీర?మయ్యాడు" అని అన్నాడు. ఇల్వలుడికి కోపం వచ్చి మహర్షి మీదికి దూకబోతే ఆయన చూపు వాడిని భస్మం చేసేసింది. అప్పటి నుంచి తిన్నది ఏదైనా వెంటనే అరగిపోవాలంటే పెద్దలు"జీర?ం జీర?ం వాతాపి జీర?ం..గుర్రం తిన్న గుగ్గిళ్ళు జీర?ం..ఏనుగు మింగిన వెలక్కాయ జీర?ం..కాముడు తిన్న కజ్జికాయ, జీర?ం.. భీముడు తిన్న పిండివంటలు జీర?ం..ఆంజనేయుడు తిన్న అప్పాలు జీర?ం..మా బుజ్జిగాడు తిన్న బొజ్జలోవన్నీ జీర?ం.." అంటూ పెద్దవాళ్ళు చిన్నపిల్లలకు అజీర?ం వస్తే వాళ్ళ పొట్ట నిమురుతూ సరదాగా పాట పాడతారు.

# సాహిత్యం, విద్య, సామాజిక సేవ రంగాలకు గుర్తుగా వీరయ్యకు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు.



**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 07 పల్లె వెలుగు** నంద్యాల పట్టణం శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న వీరయ్యకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు వరించింది. సాహిత్యం, విద్య, సామాజిక సేవ రంగాలలో విశేష కృషి, అంకితభావానికి గుర్తుగా దక్షిణ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్ పిఎల్ టిఓ) ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు- 2025ను ప్రదానం చేయనున్నారు. అవార్డును గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏప్రిల్ 13వ తేదీన ఆదివారం మధ్యాహ్నం అందిస్తారు. సాహిత్యం ,విద్య ,సామాజిక సేవా రంగాలలో విశేషమైన కృషి చేయడమే కాకుండా దీనులకు, అనాథలకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వారికి అవసరమైన ఉపాధి అవసరాలను కల్పిస్తూ వారికి ఆపన్న హస్తం అందించిన సహృదయుడు, సేవా తత్పరుడు.ఇంటర్నేనల్ లయన్స్ సేవా సంస్థలో వివిధ హోదాలలో కొనసాగుతూ విద్యారంగానికి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి నిరంతరం శ్రమించే వ్యక్తిగా గుర్తింపు పొందిన వీరయ్యకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీత అందించడం ఆనందంగా ఉంది.

**17 ఏళ్లుగా గురువుగారు పాఠశాలలో విశిష్ట సేవలు..** కందల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వీరయ్య తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పలు రంగాలలో విశిష్ట సేవలను అందించారు. విద్యార్థులకు సామాజిక అవగాహన, సమాజం పట్ల విద్యార్థుల్లో గౌరవం పెంచేలా శిక్షణ ఇస్తూ వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపారు. తాను అందించిన విశిష్ట సేవలకు, సామాజిక స్పృహ సేవ గుణం కలిగిన వీరయ్యకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు అందుకోనున్నారు. ప్రతిభ అవార్డు అందుకోనున్న వీరయ్యను శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్లు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి, పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తో పాటు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచ ఆరోగ్య దినం - ర్యాలీ.



**బేతంచెర్ల ఏప్రిల్ 7( పల్లె వెలుగు ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల పరిధి నందున్న ఆర్ఎస్. రంగాపురం గ్రామంలోగల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం నాడు డాక్టర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా ఆర్ఎస్.రంగాపురం గ్రామములో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ ఆరోగ్య కరమైన జీవన విధానం, మాతృ మరణాలు మరియు శిశు మరణాలు కలుగకుండా జాగ్రత్త వహించాలి,ఆరోగ్యమే -మహాభాగ్యం, మంచి పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా ఉంటారు అని ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈవో గఫార్, పిహెచ్ఎన్ స్వర?మాంజరి, రాజ్యలక్ష్మి, మరియు వైద్యసిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు ద్విచక్ర వాహనం చోరీ



**చిత్తూరు జిల్లా బ్యూరో , ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 7 :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ప్యాలెస్ రోడ్డు లో ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని పట్టపగలు దొంగలు చోరీ చేశారు. స్పెండర్ ప్లస్ బ్లూ కలర్ (ఏపి 03 బిజి 2486) ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి చోరి చేశాడు . దొంగ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. బాధితులు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కుప్పం ప్రాంతంలో ఇటీవల వరుస దొంగతనాలకు తోడు ద్విచక్ర వాహనాల చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 120 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ**



కర్నూలు పల్లె వెలుగు . కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 120 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) రైల్వేలో డబల్ ట్రాక్ లైన్ వర్క్ చేయించుదానికి సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు , జోహరాపురం కు చెందిన శ్రీనివాసులు రూ. 1 లక్ష 20 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్, కల్లూరు మండలం, చెంచునగర్ కు చెందిన పి. ప్రసాద్ ఫిర్యాదు చేశారు.

2) అలీ కాటన్ మిల్ ఆదోనికి చెందిన లయక్ అలీ, కుర్మ అలీ లు కలిసి పార్టనర్ షిప్ లో టెండర్ వేసి రూ. 2 కోట్ల 78 లక్షల కాటన్ ను ఆదోని చౌదయ్య %ు% సన్స్ నుండి తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆదోనికి చెందిన చౌదయ్య సన్స్ ప్రొప్రయిటర్ వేణుగోపాల్ ఫిర్యాదు చేశారు.

3) హైదరాబాద్ విప్రో కంపెనీలో సాఫ్ట్ వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు అబ్బాస్ నగర్ కు చెందిన మీర్జా విక్రం బేగ్ రూ. 3 లక్షల 80 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు మండలం, బి. తాండ్రపాడు కు చెందిన నూర్ భాషా ఫిర్యాదు చేశారు.

4) నకిలీ పత్రాలు సృష్టించి రెండు ఎకరాల పొలానికి మేమే వారసుల%ి% అంటూ మా పొలాన్ని అమ్మదానికి ప్రయత్నిస్తున్న వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన మల్లేశ్వరి, బేబీ, నాగేశ్వరమ్మల పై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , కల్లూరు మండలం ఇందిరమ్మ కట్ట కాలనీ కి చెందిన ఎం. నాగరాజు ఫిర్యాదు చేశారు.

5) నేను పద్మావతి అనే మహిళ దగ్గర చీటీలు వేశాను. ఆమె భర్త వెంకటనాయుడు ప్లాట్లు ఇచ్చి లింక్ డాక్యుమెంట్లు ఇవ్వలేదు, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ , ఎమ్మెస్ నగర్ కు చెందిన గవర్నమెంట్ హాస్పిటల్ రిటైర్డ్ హెడ్ నర్స్ బి. నాగమ్మ ఫిర్యాదు చేశారు.

6) పొలంలో సర్వేనెంబర్ రాళ్లు తీసేసి , జొన్న పంటను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలూరు మండలం , హత్తి బెలగల్ గ్రామానికి చెందిన శివశంకర్ ఫిర్యాదు చేశారు.

7) 80 వేలు అప్పు తీసుకున్నాము, వడ్డీలతో కలిపి 4 లక్షలు కట్టాము. తప్పుడు పత్రాలు సృష్టించి ఇంకా 16 లక్షలు కట్టాలని గవి గట్టు అయ్యప్ప ఇబ్బందులకు గురిచేస్తూ దౌర్జన్యం చేస్తున్నారని పెద్ద కడుబూరు మండలం , బసల దొడ్డి గ్రామానికి చెందిన లక్ష్మి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శ్రీనివాస నాయక్ , ఇబ్రహీం పాల్గొన్నారు.

# సియంఓ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి**

**-పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 07 . (పల్లె వెలుగు ):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సీఎం ఓ కార్యాలయం నుండి వచ్చి పరిష్కరించిన దరఖాస్తుల ఎండార్స్మెంట్లు సంబంధిత ఫిర్యాదుదారులకు వెళ్లడం లేదని... దీంతో సంబంధిత ఫిర్యాదుదారులు అసంతృప్తి స్థాయిలో ఉన్నట్లు వెల్లడైందని ఈ మేరకు సంబంధిత ఎండార్స్మెంట్లు అర్జీదారులకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయ సేకరణ 44 శాతమే పూర్తి అయిందని మిగిలిన అర్జీదారుల అభిప్రాయాలను సేకరించడంతోపాటు సెల్ఫీ ఫోటో, వీడియో క్లిప్పింగులను సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన దరఖాస్తులు ఇంకా 40 పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన టాప్ 10 అధికారుల జాబితా సీఎంవో కార్యాలయం నుండి వచ్చిందని... ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల, దొర్నిపాడు ఆళ్లగడ్డ మండలాలలో ప్రజాభిప్రాయ సేకరణ తక్కువ శాతంలో నమోదయిందని సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తే సమస్యలు అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ, పట్టణ ప్రాంతాలలో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయని పంచాయతీ సెక్రటరీలు,ఈవోఆర్డీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. రోడ్ల పక్కన ఉండే చెత్త కుప్పలను కాలిస్తే సంబంధిత పంచాయతీ సెక్రటరీలపై తీవ్ర కఠిన చర్యలు తప్పవన్నారు.

# గ్రామ/వార్డు సచివాలయ ద్వారా చేపట్టిన సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి




**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హోం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర చేపట్టిన సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హోం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని పెండింగ్లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1, 27,813 మంది వర్క్ ఫ్రం హోం సంబంధించి పెండింగ్లో ఉన్నారు. బేతంచెర్లలో 10 వేలు, నంద్యాల అర్బన్ లో 11,960 డోన్ లో 7,553 కొలిమిగుండ్లలో 6,981 కోయిలకుంట్లలో 5,684 ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, సిరివెళ్ల, బనగానపల్లి తదితర మండలాలలో 4 వేలకు మించి వర్క్ ఫ్రం హోం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్ ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్, సిటిజన్స్ కు సంబంధించి 2,832 మంది పెండింగ్లో ఉన్నారు. పెండింగ్ లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేలా డి ఎల్ డి ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించండి

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి**

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన కల్పించాలని, అదే విధంగా పెండింగ్ ఉన్న ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్లను, హౌసింగ్ ఏఈలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం హౌసింగ్, పిఎం సూర్య ఘర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5లక్షల 67వేల విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, అందులో 95,747 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు కు 70వేలు ఖర్చు కాగా అందులో 30 వేలు, రెండు కిలో వాట్ లకు రూ.1.40 లక్షలు ఖర్చు కాగా 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్ల ఏర్పాటుకు రూ.2.10లక్షలు ఖర్చు కాగా 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఫలకల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్లు, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్ లో వినియోగదారుడు వాడుకున్న కరెంట్ పోగా యూనిట్ కు రూ.2.9 పైసలు చొప్పున వినియోగదారుడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీటి ఏర్పాటు కోసం బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాన్ని పది సంవత్సరాల లోపు చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు ఉంటుందన్నారు.సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడా వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న 25 రోజుల్లోపు ప్రాసెస్ చేసి వినియోగదారుడికి ఇంటిపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన 120 మంది వెండర్స్ రిజిస్టర్ అయ్యారని ఏర్పాటు కోసం వారికి సమాచారం ఇచ్చిన వెంటనే ప్యానెల్ లను చెన్నై, బెంగుళూరు, హైదరాబాదుల్లో నుండి తెప్పించి వినియోగదారుడికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఇళ్లను సోలార్ ఫలకల ఏర్పాటు కోసం అద్దె రూపంలో ఇచ్చే అవకాశం ఉంటుందని అందుకు చదరపు అడుగుకు రూ.1/- చొప్పున రుసుము చెల్లించే అవకాశం ఉంటుందని అందుకు 1 కిలో వాట్ కు 100 చదరపు అడుగులు, 2 కిలో వాట్ల కోసం 200 చదరపు అడుగులు, 3 కిలో వాట్ల కోసం 300 చదరపు అడుగులు స్థలం అవసరం అవుతుందన్నారు. అందుకు వినియోగదారులకు టామ్ టామ్ ద్వారా సదరు విషయాన్ని తెలియజేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు. వినియోగదారుడు దరఖాస్తు ఇచ్చిన వెంటనే పోర్టల్ లో నమోదు చేసి 7 రోజుల్లోపు రుణ సదుపాయం అందజేయాలన్నారు. పంట ఋణాలు పొందిన లబ్ధిదారులకు కూడా ఈ పథకం వర్తించే అవకాశం ఉంటుందన్నారు.




# 16 మంది రైతులకు డి నోటిపై పత్రాల పంపిణీ







**-దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 07 .పల్లె వెలుగు ):చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 16 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి16 మంది రైతులకు డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 %ూ%1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ?ంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను బజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు.దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 16 మందికి కలెక్టర్ డి నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో బండిఆత్మకూరు మండలం, బి.కోడూరు గ్రామ నివాసి బి.రామకృష్ణారెడ్డి, %ు/%ీ%. ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు.13/1బి/2ఎలో 0.07 ఎకరాలు, బండిఆత్మకూరు మండలం, ఎర్రగుంట్ల గ్రామ నివాసి మహేంద్రనాథ్ రెడ్డి, %ు/%ీ%.వెంకటసుబ్బారెడ్డి, సర్వే నంబరు.159/1లో 0.30 ఎకరాలు, మిడ్తూరు మండలం, నాగలూటి గ్రామ నివాసి బి.వెంకటరమణారెడ్డి, %ు/%ీ%. తిరుపాల్ రెడ్డి, సర్వే నంబరు.163లో 4.08ఎకరాలు, మిడ్తూరు మండలం, దేవనూరు గ్రామ నివాసి జంగం సరస్వతి, %ు/%ీ%.నాగ రాజేశ్వరయ్య, సర్వే నంబరు.513/ఎ1లో 3.05 ఎకరాలు, పాములపాడు మండలం, మిట్టకందాల గ్రామ నివాసి ఎ.విజయసింహారెడ్డి, %ు/%ీ%.చెన్నారెడ్డి, సర్వే నంబరు.215లో 9.96 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి చెన్నారెడ్డి గారి నాగిరెడ్డి , %ు/%ీ%.శేషిరెడ్డి, సర్వే నంబరు.95/ఎ2లో 5.20 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి సిరిగిరి చంద్రశేఖర్, %ు/%ీ%.శంకరయ్య, సర్వే నంబరు.496/ఎలో 3.75 ఎకరాలు, పాములపాడు మండలం, పాములపాడు గ్రామ నివాసి ఎ.హరిసర్వోత్తమ్మ రావు, %ు/%ీ%.నాగ భూషణ్ రావు, సర్వే నంబరు.319/%ూ%1 లో 3.17 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి కె.జనార్దన్, %ు/%ీ%. కె.నారాయణ, సర్వే నంబరు.81/ఎ1లో 3.55 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి బంగారు కృష్ణవేణి, %ు/%ీ%.హరిప్రసాద్ రెడ్డి, సర్వే నంబరు.81/ఎ2లో 3.13 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి ఎస్.వామ సముద్రం, %ు/%ీ%.రామకృష్ణ, సర్వే నంబరు.244బిలో 1.46 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.తులసి, %ు/%ీ%.శ్రీధర్, సర్వే నంబరు.244బిలో 4.02 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.మల్లిక, %ు/%ీ%.ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు.244బిలో 1.27 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి వి.లక్ష్మీ దేవమ్మ %ు/%ీ%.రామకృష్ణ రెడ్డి, సర్వే నంబరు.244బిలో 1.30 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, 80-బన్నూరు గ్రామ నివాసి భాస్కర రాముడు సర్వే నంబరు.484ఎలో 0.37 ఎకరాలు, 484బిలో 1.27 ఎకరాలు, రుద్రవరం మండలం, పేరూరు గ్రామ నివాసి శీలం భాస్కర్ రెడ్డి, %ు/%ీ%. పెద్దసంజీవ, సర్వే నంబరు.166లో 0.75 ఎకరాలకు డి నోటిఫై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

# జిల్లా పరిధిలోని వివిధ మండలాలలో బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు.

నంద్యాల జిల్లా ప్రతినిధి :: ఏప్రిల్ 07 పల్లె వెలుగు జిల్లా ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ అధికారి నంద్యాల ఎస్ . రవి కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల పరిధిలో ని గోవవరం గ్రామం, మహానంది మండలం లో బెల్ట్ షాపు ల పై ఆకస్మిక దాడులు చేసి ఇద్దరి ని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 11 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గతం లో కూడా గోవవరం గ్రామం లో బెల్ట్ షాపు లు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు ని అరెస్ట్ చేయడం జరిగిందిఅలాగే ఈ రోజు న నవోదయం కార్యక్రమం లో భాగంగా గడివేములమండలం లో వై. కే. తాండ గ్రామానికి పడమర దిశన 2 కిలోమీటర్లు దూరం లో ఒక బట్టిని గురించి 800 లీటర్లు బెల్లం ఊట ని అక్కడే ధ్వంసం చేసి ముద్దాయి ని గుర్తించి అతని పై కేసు నమోదు చేయడం జరిగింది.నాటు సారాయి కి సంబంధించినటువంటి ఏ సమాచారము అయిన తెలుపాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేయవచ్చునని మరియు ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, నంద్యాల %-- 9440902586 %ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, నంద్యాల- 7989409125 మాకు అయిన తెలుపవచ్చునని తెలుపడమైనది.



# వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల . ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందరరేగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందరరేగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందరరేగా వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉ.10 నుండి సా.4 గం.ల నాలుగు వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరించారు.అదే విధంగా వేసవి కాలంలో చేయకూడదని




పనులు కూడా పూర్తిగా తెలుసుకోవాలని అందులో ముఖ్యంగా నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్న సమయంలో చిన్నపిల్లలు ఆటలు ఆడుకోరాదని, మాంసాహారాన్ని, మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవకూడదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకోకూడదని తెలిపారు.అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, ?బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందరరేగా ప్రజలకు వడదెబ్బ, వడగాలులపై, వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను, బ్యానర్లను గౌరవ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు డిఎఫ్ఓ సమీ మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ అధ్యక్షతన వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్ విచ్చేసి వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థిని, విద్యార్థులకు విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్,ఎన్సిసి కోఆర్డినేటర్లు వెంకటేశ్వరరెడ్డి, విజయనంద్, డాక్టర్ రామలింగారెడ్డి సుమారు 300కు పైగా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.వేసవికాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు టోపీ లేదా రుణాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు




కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరిం చారు.అలాగే వేసవి కాలంలో నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, సూర్యకిరణాలలో వేడి గాలులకు చిన్నపిల్లలు ఆటలు ఆడుకో రాదని, మాంసా హారాన్ని మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తూడవరాదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకో కూడదని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.అలాగే వాయిస్ రూపంలో కూడా వేసవి జాగ్రత్తలపై అవగాహన ఆడియోను కలెక్టర్ కార్యాలయంలో అధికారులందరికీ వినిపించారు.

# సన్యాసం అంటే..?

## -కాషాయం ధరించడం కాదు నా అనే అనురక్తిని విసర్జించడం



**మంత్రాలయం ఏప్రిల్ 07 పల్లె వెలుగు (ప్రతినిధి)** సన్యాసం అంటే కాషాయం ధరించడమేగాదు... నా అనే అనురక్తిని విసర్జించడం. సన్యాసం అంటే ఇంటిని వదలి పోవడం కాదు. వ్యక్తిత్వ విసర్జన చేయటం. సన్యాసం అంటే సమస్తాన్ని ప్రేమతో హ ృదయానికి హత్తుకోవడం. సన్యాసం అంటే అహంకార త్యాగం. కోర్కెలను, నాది, మాది అనే గుణాన్ని వదలివేయటం. సంసారం పట్ల అనురక్తిని త్యజించడం. సన్యాసం అంటే పరిశుద్ధమైన జ్ఞానం. వాంచలను చంపుకోలేని సన్యాసం సన్యాసమే కాదని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఐహిక వాంఛలు త్యజించలేనివారు సన్యాసానికి అర్హులు కాదని వేదపండితులు వక్కాణిస్తున్నారు. సన్యాసం అంటే ఇళ్ళు, సంసారం వదిలి కాషాయం కట్టడం కన్నా ప్రేమతో ప్రపంచాన్ని తనలోకి తీసుకోవడం. ఇది ఉత్తమ సాధకుని లక్షణమట. నిజమైన సాధకులు తమ ప్రేమను విశ్వవ్యాప్తం చేయటం, సమస్త ప్రపంచాన్ని ప్రేమతో హత్తంకోవటం. ప్రేమ సమద ృష్టి కలిగినవారు వాటిని పరిత్యజించాలి. సన్యసించాలి అనుకోరని విజ్ఞులు పేర్కొంటున్నారు. జగత్తులో నిజమమైన సంసారం మనస్సారం. దాన్ని వదలాలిగానీ ఇళ్ళను, ఇల్లాలిని కాదు. కర్మ జీవనాన్ని పరిత్యజించవలసిన పనిలేదు. సర్వకర్మలు ఆచరిస్తూ నిష్కామంగా ఉంటూ స్వస్థితి చెడగొట్టుకోకుండా ఉన్నవారే నిజమైన సాధకులు. విషయ వస్తువుల పట్ల అనురక్త చిత్తుడైన వ్యక్తి అరణ్యాలకు వెళ్ళి తపస్సు ఆచరించినా ఫలితం ఉండదని వేదవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. మనో నిగ్రహం లేకుండా ఎక్కడికి వెళ్ళినా ఇక్కట్లు తప్పవని పెద్దలు చెబుతుంటారు. సత్కార్యాచరణుడైన వ్యక్తి పంచేంద్రియ నిగ్రహం కలిగిన వ్యక్తికి గ ృహజీవనమే తపోవనమని వేదవేత్తలు తమ అభిప్రాయాన్ని వెళ్ళడించడం గమనార్హం.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ పై సెమినార్




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07 . (పల్లె వెలుగు ):** నంద్యాల నెరవాడ శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యందు గీత 4 యూత్ సంస్థ వ్యవస్థాపకులు హరి దాస్ స్వామి గారిచే "మైండ్ కంట్రోల్ పై సెమినార్ " పై మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు సెమినార్ నిర్వహించడం జరిగినది. స్వామి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తి తన మనసును తన కంట్రోల్ లో ఎలా వుంచాలి, దాని ఆవశ్యకత తద్వారా పొందే పలితాలు తదితర విషయాలను వివరించడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు యిలాంటి సెమినార్ల ద్వారా మంచి విషయాలను తెలుసుకొని ప్రవర్తించాలని కోరారు. కార్యక్రమంలో డా.బి.శేషయ్య, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాజశేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు** ....విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహంగా రాష్ట్ర ప్రభుత్వం ల్యాప్ టాప్ లను, సెల్ ఫోన్లను అందచేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 ల్యాప్ టాప్ లను, 2 సెల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను, ఇంటర్మీడియట్ కోర్సు పూర్తి చేసిన విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరుగుతోందని, విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు...

# రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**నంద్యాల రూరల్. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):**రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏ ఐ కేఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం స్థానిక నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.మొదట నూనె పల్లె బ్రిడ్జి నుండికలెక్టరేట్ కార్యాలయం వరకు రైతులు రైతు కూలీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఏఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర లేక తాము పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా చేతికి రాకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కోరుకుపోతున్నారని దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుర కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు రైతఆ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించడానికి వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు .రాష్ట్రంలో కూటమి నాయకులు ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక వాటన్నిటిని విస్మరించారని విమర్శించారు .కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రారంభ పెట్టుబడిగా 20వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని ఆ వాగ్దానం నేటికీ అమలు కాలేదు అన్నారు .



# పిజిఆర్ఎస్ ద్వారా 279 అర్జీలకునిర్ణీత గడువులోగా పరిష్కారాన్ని చూపాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 7 పల్లె వెలుగు .** పిజిఆర్ఎస్ అర్జీలకు నిరీ?త గడువులోపుగా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరము నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అర్జీదార్లవద్ద నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో సమావేశమై మాట్లాడుతూ నిరీ?త గడవులోపుగా ఫిర్యాదులను పరిష్కరించని అధికారులపై చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అధికారులు అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాల్సిందేనని గట్టిగా చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సమస్యను పరిష్కరించడం అంటే మీ పైన కూడా పని భారాన్ని తగ్గించుకున్నట్లేనని, సరైన పరిష్కారం చూపకపోతే రెట్టింపు పని భారం పెరుగుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అవసరమైతే అధికారులే స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవా అవాస్తవాలను బేరీజు వేసుకుని చక్కని పరిష్కారాన్ని చూపించాలని, పరిష్కారం కానీ సమస్యలు ఉంటే అర్జీదారానికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేకపోతున్నామో అర్థమయ్యేలా వివరించి సమాధానపరచాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ మెంబర్ షిప్ లను సాధ్యమైనంత ఎక్కువగా చేయడానికి జిల్లా, మండల స్థాయి అధికారులు క ృషి చేయాలన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో మెంబర్షిప్ చేరికల సంఖ్య చాలా తక్కువగా ఉందని, కొన్ని మండలాల్లో ప్రారంభమే కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని జిల్లా కార్యాలయాలు కూడా మెంబర్షిప్ ల నమోదులో చాలా తక్కువుగా ఉన్నారన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కి అవసరమైన రక్తాన్ని సేకరించేందుకు ప్రతి కార్యాలయంలోని ఉద్యోగస్తుల ద్వారా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించాలని షెడ్యూల్ రూపొందించి అందజేయడం జరిగిందని, నిరీ?త గడుపు ప్రకారం రక్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్తం బదులుగా రక్తం తీసుకోకుండానే అవసరమైన వారికి రక్తాన్ని నేరుగా అందజేస్తుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. చాలామందికి సరైన సమయంలో రక్తం దొరక్క చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా 279 అర్జీలను స్వీకరించడం జరిగినది. వాటిలో కొన్ని ఎలా ఉన్నాయి.. నరసాపురం మండలం ఎర్రంశెట్టి వారి పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు అర్జీని అందజేస్తూ తనకు 2.20 సెంట్లు భూమి ఉందని, నా ల్యాండ్ కన్వర్షన్ ఆన్లైన్ కొరకు పలుసార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, అతని భూమిని అడంగల్ లో నమోదుకు కోరడమైనది. భీమవరం మండలం కొత్త పూసలమర్రుకు చెందిన కొల్లాటి ధర్మరాజు అర్జీని సమర్పిస్తూ, గ్రామపంచాయతీకి 05 ఎకరాల చెరువు ఉందని, బొడ్డు బాలకృష? పంచాయితీ చెరువును వేలంపాటలో పాడుకుని చేపలు పట్టుకుని పాట సొమ్మును గ్రామపంచాయతీకి జమ చేయలేదని, సొమ్ము పంచాయితీకి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భీమవరం మండలం యనమదుర్రుకు చెందిన నౌతల రమాదేవి తన ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పు కోసం పలు పర్యాయాలు అధికారులు చుట్టూ తిరుగుతున్న చర్యలు తీసుకోలేదని, నా స్కూల్ సర్టిఫికెట్ ఆధారంగా నా ఆధార్ కార్డులో పుట్టిన తేదీని మార్చవలసిందిగా అర్జీ సమర్పించారు. పాలకోడేరు మండలం విస్సా కోడేరు గ్రామానికి చెందిన కండవల్లి మేరీ తనుకు ఇంటి స్థలం మంజూరు చేశారని ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకున్నానని కానీ ఇంటికి వెళ్లే మార్గం లేదని, కావున ఇంటికి దారి చూపించాలని కోరారు. గణపవరం మండలం దాసుళ్ల కుమాధవల్లి గ్రామానికి చెందిన కంకిపాటి చిన్నబాబు అర్జీని సమర్పిస్తూ, నా తల్లి పేరును 27 సెంట్లు వ్యవసాయం ఉందని, 2023 సంత్సరములో నా తల్లి నా పేరున రాశారని, వెబ్లాండ్ నందు కనిపిస్తున్న పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయడంలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి.డి డా.కె.సి.హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితర్లు పాల్గొన్నారు..

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు

## -విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

## -జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 07 . (పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 07-04-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు ....**మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ టెన్నిస్ క్రీడలలో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించిన ఇండియన్ డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినందించారు.. జాతీయ టెన్నిస్ మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్ ను సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అభినందించి సన్మానం చేశారు ..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ జఫ్రీన్ మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ క్రీడలలో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారని, అదే విధంగా నంద్యాలకు చెందిన సాయి చందన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందించాల్సిన విషయమన్నారు... తద్వారా 2025 నవంబర్ నెలలో జపాన్‌లో జరగనున్న బధిరుల ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఆమె అర్హత సాధించారని, భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకటనారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.





**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,**
**ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్**
**జన ఔషధీ కార్యక్రమం ద్వారా**
**నిరుపేదలకు తక్కువ ధరలకే ఔషధాలు**
**కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీ పాటి నాగరాజు.**

కర్నూలు పల్లె వెలుగు ...స్వఛరేద సంస్థలు అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీ.జీ భరత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందరరేగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం పథకం క్రింద గుర్తించిన విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ పంపిణీ గావించారు. మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందరరేగా ప్రజల్లో అవగాహన కల్పించడం కొరకు స్వఛరేద సంస్థలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్లడ్ లో ప్రివెంటివ్ రిపోర్ట్స్ చేపించుకున్నట్లయితే మనిషిలో కనపడని వ్యాధులు ఏమన్నా ఉంటే బయటపడతాయని, వెంటనే వైద్యం తీసుకుంటే సంబంధిత వ్యాధులనుండి తప్పించుకోవచ్చు అన్నారు. పైకి ఆరోగ్యంగా కనబడుతు కూడా అకస్మాత్తుగా మరణానికి గురైన యువత కూడా ఉన్నారు, కావున ప్రతి మనిషి కి హెల్త్ చెకప్ చాలా అవసరం అని అన్నారు. కర్నూలు కు త్వరలో స్కిన్ సెంటర్ ను తీసుకు వస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ వారు తెలియజేయడం చాలా సంతోషం అన్నారు, అందులో ఆంధ్రప్రదేశ్లోని మొట్టమొదటి స్కిన్ సెంటర్ మన కర్నూలుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్కిన్ సెంటర్ ఏర్పాటు చేయడంలో జిల్లా యంత్రాంగం తరుపున కానీ, ప్రజాప్రతినిధుల తరఫున గాని పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి సొసైటీ వారికి తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు బ్లడ్ బ్యాంక్ ద్వారా బ్లడ్ సరఫరా చేసినందుకు ఎన్నో కుటుంబాలు రక్షించబడినవి అని అన్నారు. ఇలాంటివారిని ఇంకా ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీ పాటి నాగరాజు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు క్షేత్రస్థాయిలో వైద్య సేవలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారు వారికి కృతజ్ఞతలు అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 2004 సంవత్సరంలో స్థాపించ బడింది ఇప్పటికే ఐ బ్యాంకు కు సంబంధించి కళ్ళ ను అందచేయడం లో కర్నూలు దేశంలోనే రెండో స్థానంలో నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. బ్లడ్ బ్యాంకు కు సంబంధించి ఇప్పటికే ఎంతోమందికి బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రమాదాలకు గురైన సమయంలో బ్లడ్ ను సరఫరా చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఇప్పుడు స్కిన్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. స్కిన్ అవసరమైనప్పుడు మనము ప్రస్తుతం ముంబాయి నుంచి తెచ్చుకుంటున్నామని, మన ప్రాంతంలో స్కిన్ సెంటర్ ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది అని అందుకు అవసరమైన సహాయ సహకారాలు రెడ్ క్రాస్ సొసైటీకి నేను అందిస్తానని ఎంపీ అన్నారు. వైద్య పరంగా చూస్తే రాయలసీమకే కాకుండా తెలంగాణ నుంచి కూడా కర్నూలు ఆసుపత్రికి వస్తుంటారని కాబట్టి ఈ హాస్పిటల్ ను అభివృద్ధి చేసుకోవడం ఎంతైనా అవసరమని అన్నారు. జన ఔషధి కార్యక్రమం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొప్ప సంకల్పమని దీని ద్వారా పేద ప్రజలకు తక్కువ ధరలతో ఔషదాలు అందేలా చూడాలని రెడ్ క్రాస్ సొసైటీ వారికి కూడా ఎంపీ సూచించారు. మన ప్రాంతంలో స్కిన్ సెంటర్ తో పాటు, తల సేమియా వ్యాధికి సంబంధించి న వైద్యము కూడా రెడ్ క్రాస్ సంస్థ వారు ప్రజలకు అందించాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ నుండి ఇప్పటివరకు లక్ష 75 వేల యూనిట్ల బ్లడ్ ను ప్రజలకు ఉపయోగపడే విధంగా సరఫరా చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రికి 50 శాతం ఫ్రీగా ఇస్తున్నామని అన్నారు. మా సంస్థ క్షేత్రస్థాయిలో ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించామని, బ్లడ్ డొనేషన్ క్యాంపులను కూడా నిర్వహించామని అన్నారు. ఐ బ్యాంకు ను కూడా నిర్వహించామని, త్వరలో ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటిగా స్కిన్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామని చైర్మన్ తెలియజేశారు. అనంతరం జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం పథకం కింద గుర్తించిన విభిన్న ప్రతిభావంతులకు 38 వీల్ చైర్స్ ను , రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతిభ కనబరిచిన సభ్యులకు ప్రశంసా పత్రాలను అతిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్ర కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ వెంకటకృష?, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, దోనపాటి ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి రయిస్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాల్సిందే

నంద్యాల వ్యవసాయం . ఏప్రిల్ 07 . పల్లె వెలుగు ):వివాదాస్పద వక్ేసవరణ బిల్లును నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న కనీసం ఏ ఒక్క హిందువు కైనా మేలు చేసిన అంశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కేవలం హిందూ ముస్లింలను మత ప్రతిపాదికన విభజించి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? మోడీ పాలనలో లక్షపైచిలకు రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాటిపై ఏం సమాధానం చెబుతారని . పెరిగిన ధరలను నియంత్రించలేక పోయరన్నారు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నదని పార్లమెంటు ఉభయ సభలలో బిల్లును ఆమోదం చేస్తుందన్ని. ఈ నియంత ృత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షులు ఎస్.అబులేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని ఇది ముస్లిం ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం మాత్రమే కాదని, ముస్లింలను దేశానికి శత్రువులుగా చూపే ప్రయత్నం అని అన్నారు వక్ేబిల్లును ఆమోదించడం అంటే రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరచడమే అన్నారు. ఎస్ డి పి ఐ అధ్యక్షుడు. ఇజస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి, బీహార్ లోని ఆర్జెడి పార్టీలు వక్ేసవరణ బిల్లుకు మద్దతునిచ్చి చరిత్ర హీనులుగా మిగిలిపోయారన్నారు. ఈ నల్ల చట్టాన్ని కేంద్రం ఉప సంహరించుకునేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ




ముస్లింలను. ప్రజలను. ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు. ఎస్ డి పి ఐ కార్యదర్శి కరీముల్లా. జాను జాగో నాయకులు... మహబూబ్బాషా. ఇన్సాఫ్ నాయకులు ఎస్ మా భాష. ఫక్రుద్దీన్. ఆలీ. సిపిఐ ఏఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పనులను వేగవంతం చేయండి



**నగరపాలక అధికారుల సమీక్ష మంత్రి టీ.జీ. భరత్**
**రహదారుల పనుల్లో జాప్యం చేయొద్దు**
**పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**
**తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి**

కర్నూలు పల్లె వెలుగు ... నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అన్ని విభాగాల అధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించి రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌వీహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండోవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ, రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్కాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రివేళల్లో కాకుండా, సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. దోమల సమస్య పరిష్కరించాలని, కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, 107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా అందజేస్తున్నామని, వాటి ద్వారా దోమల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష?, స్వర?లత, మంజూర్ బాష, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ఏప్రిల్ 7 : కుప్పం పట్టణంలోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని పి ఈ ఎస్ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నర్సింగ్ వైద్య కళాశాల విద్యార్థులచే సోమవారం నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆరంభం – ఆశాజనక భవిష్యత్తు అనే నినాదంతో మాతా శిశు ఆరోగ్య సంరక్షణను గురించి వైద్యులు అవగాహన కల్పించారు. ప్రసూతి, నవ జాత శిశు మరణాల నివారణ చర్యల పట్ల మెలకువలు తెలియజేశారు. తల్లుల మానసిక ఆరోగ్యం, గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లి, బిడ్డ ఆరోగ్యకరమైన భవిష్యత్తు గురించి అవగాహన కల్పించారు. అలాగే ప్రతి వ్యక్తి ఆరోగ్యకరంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన ఆహారం, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను ప్రదర్శన పరంగా వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. ర్యాలీ సుబ్బారావు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. అభిరామి, ప్రసూతి విభాగాధిపతి డా. ప్రదీప్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డానియల్ అరుణ్ కుమార్, సిహెచ్ ఎన్ విభాగధిపతి శుభ వెల్విజి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మెల్విన్ డేవిడ్, అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీదేవి, పవిత్ర, దివ్యశ్రీ, అధ్యాపకులు రామకృష?, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.




## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 34 వినతులు.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 26 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా శాప్ చైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష?, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ లు విచ్చేసి టిడిఆర్ బాండ్ల అవకతవకలకు పాల్పడిన వారిపై విచారణ జరపాలని, ఇవ్వాల్సిన వారికి పారదర్శకంగా అందజేయాలని కమిషనర్ ను కోరారు. వేశాలమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నరసింహ ఆచారి కోరారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నందు ఆక్రమిత స్థలంలో మరుగుదొడ్లు , వాహనాల పార్కింగ్ వినియోగిస్తున్నారు పరిష్కరించాలని, సంజీవయ్య నగర్ లో రాకపోకల మార్గం ఆక్రమించారని, ఆస్తిపన్ను అధికంగా వస్తోంది తగ్గించాలని, అమెరికా బార్ వద్ద వివిధ కంపెనీల వానలు రోడ్డుపై నిలబెట్టడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజి అరికట్టాలని, ప్రభుత్వ ఇళ్లు ఇప్పించాలని, జర్నలిస్ట్ కల్యాణిలో చెట్టు కొమ్మల వలన రాకపోకలకు ఇబ్బంది ఉందని , టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, పలు ప్రాంతాలలో సి.సి.రోడ్లు వేయాలని, చెరువులు ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని, విశ్వ సాయి విద్యాలయం వద్ద రాకపోకలకు ఇబ్బంది ఉంది తొలగించాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, ఉన్నారు.

## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు పల్లె వెలుగు . ...పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు...సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..రీఓపెన్ కేసులు 104 ఉన్నాయని, వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదేపదే అర్జీదారులు సమస్యల పరిష్కారం కోసం తిరగకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలు ఉంటే, ఆ విషయాన్ని స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియచేయాలని సూచించారు..సిఎంఓ గ్రీవెన్స్ లను ఆయా శాఖల జిల్లా అధికారులు సీరియస్ గా తీసుకుని పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కారం అయిన అర్జీలను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**



కర్నూలు పల్లె వెలుగు .....ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తప్పనిసరిగా పాదర్శికత పాటించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష? అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, స్వర?లత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. 42వ వార్డు రాజీవ్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుబ్బయ్య, సుబ్బమ్మ, తదితరులు విన్నవించారు.
2. కే.సి. కెనాల్ శుభ్రపరిచి, చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు నిబంధనలు పెట్టి, అవగాహన కల్పించాలని సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) జిల్లా ఇంఛార్జ్ హరిష్ కుమార్ రెడ్డి, స్థానికులు మల్లమ్మ, తిలక్ కోరారు.
3. ఎం.ఎం. విల్లాస్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు శివప్రసాద్, ఉదయ్ కిరణ్ తదితరులు విన్నవించారు.
4. కృష? నగర్ నందు డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉందని, తద్వారా మురుగు నీరు తమ ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానికులు అశోక్ ఆచారి, సురేష్ కుమార్, సాయికిరణ్ కోరారు.

## నగరపాలక చలివేంద్రాల్లో చల్లని త్రాగునీరు అందిస్తాం.

**కమిషనర్ ఎన్.మౌర్య**




తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 పల్లె వెలుగు వేసవిలో నగర ప్రజలు, యాత్రికుల దాహార్తిని తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాల్లో చల్లని(కూల్)నీరు అందిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రామానుజ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మధ్యాహ్నం కమిషనర్ ప్రారంభించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలు, విచ్చేసే యాత్రికులకు వేసవిలో దాహార్తి తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని 12 ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ చలివేంద్రాల్లో చల్లని(కూల్ వాటర్) త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే చల్లని మజ్జిగ కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి. ఈ. లలిత తదితరులు ఉన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి..
### అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలి
### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**నూజివీడు/ఏలూరు చీఫ్ బ్యూరో, ఏప్రిల్, ,7 పల్లె వెలుగు** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, కలిసి కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి అర్హులైన వారి అర్జీలను నిరీ?త గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలన్నారు. . పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు అందిన అర్జీలలో కొన్ని.. నూజివీడు మండలం హనుమంతనిగూడెం గ్రామానికి చెందిన మంతెన వీరాస్వామి తనకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా, దరఖాస్తు పరిశీలించి పరిష్కరించాలని వ్యవసాయశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు కు చెందిన గోళ్ల వాసు తన దరఖాస్తులో నూజివీడు సుంకొల్లు బైపాస్ రోడ్డు నిమిత్తం తన భూమిని సేకరించారని పరిహారం ఇంకా అందించలేదని కోరారు. దరఖాస్తులకు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారుల భవనాలు శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం వెంకటాయపాలెం చెందిన అనమాల గోవిందరావు తనకు తండ్రి ఆస్తిలో తన వాటాగా వచ్చిన భూమిలో మామిడి చెట్లు వేసుకున్నానని సదరు పంటకు నీరు అందకుండా తన సోదరులు అడ్డుకుంటున్నారని తన సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. విచారణ చేసి తకు చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దార్ను కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు చెందిన రాపార్ల బాలక ృష? తన దరఖాస్తులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు లో తమ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు పరిహారం అందించన కారణంగా కాలువ తవ్వకం పనులకు అంగీకరించడం లేదని, వారికి పరిహారం అందించి సాగునీటి సమస్య లేకుండా చేయాలని కోరగా దరఖాస్తుల పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాల్సింది ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముక్కోళ్ళపాడు కు చెందిన జగ్గవరపు వెంకటరెడ్డి తన భూమిని ఫ్రీ హోల్డ్ భూమిగా గుర్తించి అడంగల్ లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని కోరగా, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవలసిందిగా తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం హనుమంతుని గూడెం కి చెందిన కూరపాటి జమలయ్య తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిపిఓ కె. అనురాధ, డిసిఓ ఏ. శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, పౌరసరఫరాల సంస్థ జిల్లాల మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్సీ త్రినాథ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అట్లహాసముగా బండలాగుడు పోటీలను ప్రారంభించిన. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా మార్చి 7 పల్లె వెలుగు** మండల పరిధిలోని తుడుచర్ల గ్రామంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా బండ లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మండ్రా సురేంద్రనాథరెడ్డి,హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్ల అని ఇప్పుడు ఎడ్ల పెంపకము తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రైతులకు గుర్తు చేసేలా సంతోషకరమైన వాతావరణంలో ప్రజలు పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. చూడడానికి చాలా ఆనందంగా ఉంది అన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేత. మొదటి బహుమతి. బి లక్ష్మన్న రూ50,000 వేలు హెచ్ కైరవాడి గోనెగండ్ల మండలం, రెండవ బహుమతి బి సతీష్ కుమార్ రెడ్డి రూ40,000 వేలు ఎచ్చెర్ల గ్రామం రాజోలి మండలం, మూడో బహుమతి చిన్న గిడ్డయ్య రూ30,000 వేల రూపాయలు వేమట గ్రామం కర్నూల్ జిల్లా, నాలుగో బహుమతి చల్ల వెంకటేశ్వర్లు ఇన్ కొత్తపల్లి నంద్యాల జిల్లా ఐదవ బహుమతి డాక్టర్ రషీద్ జక్కలేరు గ్రామం, ఆరో బహుమతి నడిపి గిడ్డయ్య రేమట గ్రామము కర్నూలు జిల్లా, మరియు కన్సోలేషన్ విజేతలు డాక్టర్ రషీద్ జక్కలేరు రూ3000, వేలు చాబోలు రఫీ నంద్యాల రూ3000 వేలు, కే వెంకట్ కెంపలె రూ3000 వేలు , వి గోపాల గౌడ్ రుద్రవరం రూ3000 వేలు రూపాయలు అందజేశారు. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి , బి టిడిపి బిసి సెల్ ఆర్గనైజరింగ్ సెక్రటరీ నల్లబోతుల రాముడు, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు,తర్తూర్ రమణారెడ్డి, సత్యనారాయణ శెట్టి, తర్తూరు దేవస్థానం చైర్మన్ నారాయణరెడ్డి, శివరామిరెడ్డి, గ్రామ మరియు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు





**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 నంది పత్రిక** రేపు మంగళవారం జరుగనున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ మురళీ మోహన్ తో కలసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆలయ అధికారులు,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు( గబ్బర్ సింగ్ ), కాయల జగన్నాధం,ఏపుగంటి రాంబాబు, ఏపుగంటి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరుకు శ్రీరామనవమి ప్రశంసాపత్రం




**తిరుపతి. ఏప్రిల్ 07 . పల్లె వెలుగు :** తిరుపతి జిల్లా గూడూరు మండలం విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజు శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఐఎస్ బిఎన్ గుర్తింపు కలిగిన నేను సైతం కవిపత్రిక వారు శ్రీరామరాజ్యం అనే అంశంపై నిర్వహించిన కవితోత్సవంలో పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో బహుముఖమైన పాత్ర కలిగిన రామరాజ్యం యొక్క విశిష్టతని తెలిపే కవితను రచించినందుకు నిర్వాహకులు అభినందనలతో ప్రశంసాపత్రాన్ని బహుకరించినట్లు చెప్పారు.

## 41వ సారి రక్తదానం చేసిన సిఎంఆర్టి కొండయ్య



నంద్యాల జిల్లా చాగలమర్రి మండల విద్యాశాఖాధికారి కార్యాలయములో పనిచేస్తున్న సిఎంఆర్టి ఎన్ కొండయ్య 41వ సారి రక్తదానం చేశాడు. నంద్యాల జిల్లా శాంతిరాం వైద్యశాలలో చాగలమర్రి మండలం ఆవులపల్లె గ్రామానికి చెందిన తుపాకుల చిన్నమ్మ అనే పేషంట్ కు ఎమర్జెన్సీగా రక్తం అవసరం అవ్వడంతో కొండయ్య రక్తదానం చేశాడు. కొండయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వాళ్ళమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత సహ ృదయంతో ఆలోచించి ఆరు నెలలకు ఒక సారైన రక్తదానం చేయాలని ఆయన కోరారు.

## ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం నావంతు కృషి చేస్తా.

### వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలి : ఎమ్మెల్యే సత్యానందరావు



**విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 పల్లె వెలుగు** నియోజకవర్గంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు క ృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశా లలో పీఎం సూర్య ఘర్ ఎం యు ఎఫ్ టీ బిజ్లీ యోజన పథకం మరియు యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి,ఉద్యోగ అవకాశాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామక ృష?,కేవీ సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి ప్రజల సహకారం అభినందనీయం



**కర్నూలు పల్లె వెలుగు ..** కర్నూలు నగరాభివ ృద్ధికి సకాలంలో పన్నులు చెల్లిస్తూ ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్ళలో గణనీయ పురోగతి సాధించిన శుభసందర్భంగా, సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో, రెవెన్యూ సిబ్బంది, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ విభాగం సిబ్బంది, అడ్మిన్లు, అమెనిటీస్ కార్యదర్శులు, పన్ను వసూళ్లు కౌంటర్ సిబ్బంది, డిపిఓలు, పన్ను వసూళ్ల కోసం అహర్నిశలు కష్టపడ్డారని, ఫలితంగా ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. గతంలో ఎప్పుడు లేనంతగా ఆస్తి పన్ను 75.78%, తాగునీటి కొళాయి చార్జీలు 38.99% వసూలు చేయడం శుభపరిణామం అన్నారు. తాజాగా నూతన సంవత్సరంలో సైతం సోమవారం ఒక్కరోజే ప్రజలు రూ.65 లక్షలు పన్నులు చెల్లించారని, దీనికి సిబ్బంది ప్రజల్లో విస్త ృత చైతన్యం కల్పించడమే కారణమన్నారు. ఇదే ఉత్సాహంతో నూతన ఆర్థిక సంవత్సరంలో సైతం ఇంతకుమించి పన్నులను వసూలు చేయాలని కమిషనర్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, ఆర్ఐలు, ఏఈలు, అడ్మిన్లు, అమెనిటీస్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటికీ అద్దంలో మొహం చూసుకున్నా చంద్రబాబు కనిపించడం బాధాకరం: షర్మిల సెటైర్

వైసీపీకి, ఆ పార్టీని మోసే సంస్థలకు ఇంకా పచ్చ కామెర్ల రోగం తగ్గినట్లు లేదు... కళ్ళకు కమ్మిన పసుపు బైర్లు తొలగినట్టు లేదు అంటూ ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇప్పటికీ అద్దంలో మొహం చూసుకున్నా చంద్రబాబు గారు కనిపించడం చాలా బాధాకరం... అంటూ సెటైర్ విసిరారు. మేం ఏది చేసినా అర్థం, పరమార్థం టీడీపీ అనడం వారి వెర్రితనానికి నిదర్శనం అని విమర్శించారు. స్వయంశక్తితో ఎదుగుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటుంటే, ప్రత్యామ్నాయ పార్టీగా ప్రజల్లో ముద్ర వేసుకుంటుంటే, చూసి ఓర్వలేక, అసత్యపు ఆరోపణలతో నిందలు వేయడం మీ చేతకానితనానికి నిదర్శనం అని షర్మిల ధ్వజమెత్తారు. **చెప్పుతో కొట్టినా మీరు మారలేదు** 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు చెప్పుతో కొట్టినట్లు తీర్పునిచ్చినా... మీ నీచపు చేష్టలు మారలేదు. అసత్యాలు వల్లె వేయడం మానుకోలేదు. నిజాలు జీరి?ంచుకోలేని మీరు... ఇక ఈ జన్మకు మారరు అని రాష్ట్ర ప్రజలకు మరోసారి అర్థం అయ్యింది. ఇంతకాలం ఎవరి సేవలో ఎవరు తరించారో అందరికీ తెలుసు.

## పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగాపలువురు అర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాజకుమారి గనియా నిర్వహించిన వీడియో కానారేన్సో కూడా పాల్గొన్నారు.

## డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేత.. రాము యాదవ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 7 పల్లె వెలుగు** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ను ఆళ్లగడ్డకు చెందిన నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి బంగారు రాము యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి.. శ్రీశైల మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని రాము యాదవ్ అందజేశారు.

## బస్టాండ్ నుండి బస్సుల రాకపోకలపై మండల సమావేశంలో చర్చ



**దొర్నిపాడు ఏప్రిల్ 7 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బస్టాండ్ ఏర్పాటు చేసింది ,కానీ అప్పటి నుండి ఇప్పటివరకు బస్టాండ్ నుండి బస్సులరాకపోకలు తిరిగిన దాఖలాలు లేవు సోమవారం మండల అధ్యక్షుడు గోపవరం అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన మండల సర్వసభ సమావేశంలో బస్టాండ్ నుండి బస్సుల రాకపోకలపై చర్చ సాగింది,ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోరు బస్టాండ్ నుండి బస్సులు రావు అనే దానిపై వాడివేడిగా సమావేశం సాగింది,దీనిపై స్పందించినజడ్పిటిసి శకుంతల రెడ్డి ఆర్టీసీ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ బస్టాండ్ నుండి బస్సుల రాకపోకలను సాగిస్తారా లేకుంటే దాతలు ఇచ్చిన స్థలాన్ని వెనక్కి ఇస్తారా అన్నారు, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు గ్రామంలో జరిగిన ప్రగతి అభివ ృద్ధిపై సభలో అధికారులుచదివి వినిపించారు పారిశుధ్యం పై ద ృష్టి సారించాలని ఎంపీపీ అధికారుల ను ఆదేశించారు , ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర పాల్గొన్నారు,మండల సర్వసభ సమావేశం సాఫీగా సాగింది ఈ సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు వార్డు సభ్యులు రెవెన్యూ సిబ్బంది మండల సిబ్బంది హాజరయ్యారు

## మర్రిపాడులో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం..

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా



**మర్రిపాడుఏప్రిల్ 07 పల్లె వెలుగు :** పేదింటి మహిళల స్వయం ఉపాధి పై ఉచిత కుట్టు మిషన్ పంపిణీ మరియు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నాడు మర్రిపాడు మండల కేంద్రంలోని ఆర్ఎస్కే భవనము నందు ఆత్మకూరు శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ మరియు ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళా మణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి,మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు, సర్పంచ్ షేక్ బి బి జాన్, ఉప సర్పంచ్ గంగవరపు చెన్నప నాయుడు,గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ముప్పాళ్ళ వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు,కోటా విజయభాస్కర్ రెడ్డి,ఆరికట్ల పుల్లయ్య,గుమ్మా రవీంద్రారెడ్డి, శాఖవరపు సురేష్,దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, తమటం ఈశ్వర్ రెడ్డి, అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి,అన్నవరపు నారాయణరెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడివేముల మండలంలో ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ 2025 కార్యాచరణ ప్రణాళిక

**పల్లె వెలుగు గడివేముల** మండల స్థానిక మహిళా మండలి నందు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్ రెడ్డి ,మరియు %ఎపీఎం% నాగరాజు గారి ఆధ్వర్యంలో ప్రక ృతి వ్యవసాయంపై మండలస్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహారధాన్యాలు, కూరగాయాలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రక ృతి వ్యవసాయం కొరకు నిధులు కేటాయించిందని, తద్వారా గ్రామాల్లో రైతులు ప్రక ృతి వ్యవసాయంపై అసక్తి చూపాలని ఏవో కోరారు. ప్రక ృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య విలువలు పెంచుకోవాలని , నేల వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు. ఏపీఎం నాగరాజు గారు మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారుచేసుకోవడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రాజశేఖర్ అను రైతు ప్రక ృతి వ్యవసాయంలో సాగు చేసిన దిగుబడులు గురించి తెలిపారు. మస్టర్ ట్రైనర్ లత, మరియు మౌనిక పి యం డి స్ గురించి ఎప్పుడూ వేసుకోవాలి వేసుకోవడం వల్ల ఉపయోగాలు రైతులకు వివరించారు ,అలాగే యాక్షన్ ప్లాన్ లో చిన్న సంఘాల సభ్యులను 5 కేటగిరీలాగా విభజిస్తూ అందులో %జ% 1 కేటగిరిగా ప్రక ృతి మరియు రసాయన వ్యవసాయం చేసే రైతులుగా ,%జ% 2 కేటగిరి ప్రక ృతి వ్యవసాయం చేయాడానికి ముందుకు వచ్చె రైతులుగా, %జ% 3 పూర్తిగా రసాయన వ్యవసాయం చేసేవారిగా, %జ% 4 వ్యవసాయముతో సంబంధం లేకుండా ఇతర వ ృత్తులు చేసుకునే వారిని, చివరగా %జ% 5 వ్యవసాయ కూలీ రైతులు గా గుర్తించి వారితో ప్రక ృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లే ప్రక్రియల గురించి వివరించారు లత . అలాగే పూర్తిగా ప్రక ృతి వ్యవసాయం చేసే వారిని సీడ్ టు సీడ్ రైతు గా పరిగణించి వారికి పండించిన పంటలకు



# మంత్రులకు ఘన స్వాగతం పలికిన చమర్తి.

**అధికారులతో బ్రహ్మోత్సవాల పై సమీక్ష,**
**ఒంటిమిట్ట కోదండరామ స్వామి వారిని**
**మంత్రులతో కలిసి దర్శించుకున్న**
**రాజంపేట అన్నమయ్య టిడిపి అధ్యక్షులు**
**చమర్తి జగన్మోహన్ రాజుగారు.**
**కళ్యాణ వేదిక పరిశీలన,,,**

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి.7** ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్టకు విచ్చేసిన మంత్రులకు రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మరియు యువజన క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి బీసీ జౌళి చేనేత శాఖ కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత గారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర. పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి. తో పాటు ఒంటిమిట్ట పర్యటనకు విచ్చేసిన పలువురు నాయకులకు పూలమాలతో సాదర స్వాగతం పలికారు. ముందుగా వేదమంత్రాలు సాక్షిగా స్వామి వారిని మంత్రుల బృందం దర్శించుకున్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, 11 వ తారీకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్వామివారి కళ్యాణ వేదికను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీవిని ఎరిగిన రీతిలో ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామనీ, బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తునికి తీపి గుర్తుగా మంచి ఏర్పాట్లు చేస్తున్నామని,



కళ్యాణం విషయంలోనూ ప్రతి భక్తుడు లోక కళ్యాణ వైభోగం తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెదేపా కౌన్సిలర్లు అందరూ కలిసి కడప కలెక్టరేట్ ఆఫీస్



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్.7** ప్రొద్దుటూరు తెదేపా కౌన్సిలర్లు అందరూ కలిసి కడప కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లి ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో గత నెలలో 24/3/2025 వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంను రద్దు పరచమని కోరుతూ కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది.గత నెలలో 24 తేదీ సాయంత్రము నాలుగు గంటలకు జరిగిన కౌన్సిల్ సమావేశం యొక్క నోటీసులను తెదేపా కౌన్సిలర్లకు అందజేయకుండా వైసిపి కౌన్సిలర్లు మాత్రమే చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించి ఏకపక్షంగా నిర?యం తీసుకొని అజెండాను పాస్ చేసుకోవడం జరిగింది.అజెండాలోని అంశాలలో వైసిపి వారికి లాభం వచ్చే విధంగా మున్సిపాలిటీ నిధులకు నష్టం వాటిల్లే విధంగా వర్కులు ఆమోదించుకోవడం జరిగింది.కావున ఆ సమావేశం యొక్క అజెండా ఆమోదాన్ని రద్దు పరచ వలనని కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులతో సమావేశం.




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 07 పల్లె వెలుగు:** ఆళ్లగడ్డ డివిజన్ మండల కేంద్రం రుద్రవరం లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలోపక ృతి వ్యవసాయ కన్వర్జెన్సీ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక గురించి రైతులందరూ పక ృతి వ్యవసాయం చేయాలి రైతులకు ఉన్న పొలంలను ఈ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో ఎంటర్ చేపించుకోవాలి ఖరీఫ్లో పంట వేసే ముందర పిఎండిఎస్ వేసుకోవాలి ఈ వార్షిక ప్రణాళిక కు అన్ని డిపార్ట్మెంట్స్ సహకరించాలని కోరారు. ఏపీఎం మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి ఒక్క ఎస్ హెచ్ జి సభ్యురాలు ఎంటర్ చేపించుకోవాలి వారికున్న పొలం వివరాలను నమోదు చేసుకొని ప్రతి ఒక్కరూ పక ృతి వ్యవసాయం చేయాలని చెప్పడం జరిగింది మరియు ప్రతి ఒక్కరు కిచెన్ గార్డెన్లో వేసుకుని ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులను తినాలని చెప్పడం జరిగింది. రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ కన్వర్జేషన్ మీటింగ్లో ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సహకరించాలి వారికి రైతుల వివరాలను మరియు ఎస్ హెచ్ జి వివరాలను క్యాడర్ ఇచ్చి సహకరించాలని కోరడమైనది. నాగేశ్వర రెడ్డి ఫీల్డ్ ఎంటి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి క్యాడర్ గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటిని సర్వే చేసి సర్వేల ప్రకారం గా వచ్చిన రైతులకు పిఎండిఎస్ ప్లానింగ్ చేయాలని తెలియజేయడం జరిగింది. హాజరైన వారు సీసీలు, వివో ఏలు, విఏఏలు, విహెచ్ఎలు, ఎంసీఏ శివశంకర్, ఎన్ ఎఫ్ ఎల్ టు గౌరీ, డిజిటల్ ఎల్టు వెంకటేశ్వర్లు, ఐ సి ఆర్ పి లు పక ృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు సమావేశంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల రథోత్సవ కార్యక్రమం



**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ఉన్న రామాలయం కమీటి, ఆధ్వర్యంలో సీతారాముల వార్ల రథోత్సవ కార్యక్రమం సోమవారం పురోహితులు రాము, హరిక ృష?ల వేధమంత్రోశ్చరణల నడుమ గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా భక్తులు. గ్రామస్థులతో కలసి ఆలయపురోహితులు సీతారాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామంత పల్లకిలో వేయించింప చేసి ఊరేగింపు చేశారు. భక్తులు రథాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. సీతారాముల దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంలో వేయించింపచేసి, ఆలయపురోహితులు ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాళాలు, భాజాబజంత్రిలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీధుల వెంట ఊరేగింపుగా రథోత్సవకార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. తేరును భక్తులు లాగుచుండగా గ్రామస్థులు, మహిళలు, యువతులు ఉత్సవమూర్తులకు కాయా కర్పూరం సమర్పించి సీతారాములను భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. రథోత్సవం ముందు అమ్మవారి వేషాధారణలో ఓ మహిళ సాంప్రదాయ న ృత్యం చేస్తూ భక్తులు, గ్రామస్తులకు కనువిందు చేసింది. జరుగుతున్న ఈ రథోత్సవ సన్నివేశాన్ని తిలకించేందుకు వివిధప్రాంతాలనుండి భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో వచ్చి భక్తి పరవశులయ్యారు.



## ఈ రోజు నుంచి ఎండలు చుక్కలు చూపిస్తాయి: కూర్మనాథ




**అనంతపురం ఉమ్మడి జిల్లా ఏప్రిల్ 7 పల్లె వెలుగు** ఆ మధ్యలో వర్షం పడటం వల్ల జనాల కాస్త ఊరట కలిగింది కానీ మళ్లీ ఎండలో పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. అనంతపురం జిల్లాలో నేటి నుంచి క్రమంగా ఎండ తీవ్రత పెరుగు ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మా నాథ్ తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో 41-43 డిగ్రీల సీ వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనితో తరచూ నీళ్లు తాగాలని, గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు వ ృద్ధులు వీలైనంత వరకూ అవసరమైతే తప్ప బయటకు పోకూడదని ఇంట్లోనే ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**సి బెళగల్ (పల్లె వెలుగు**సి బెళగల్ మండలంలోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా డాక్టర్ సుజాత ఆధ్వరంలో హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత మాట్లాడుతూ శారీరక శ్రమ, మానసిక ఉల్లాసంతోనే పరిపూర?మైన ఆరోగ్య, జీవన భాగ్యాన్ని సాధించవచ్చునని అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్య రక్షణ హక్కు కోసం 1948 ఏప్రియల్ 7న డబ్యూహెచ్ఓ నెలకొల్పిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతియేటా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డబ్యూహెచ్ఓ పిలుపు మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ర్యాలీలో ఆశాజనక భవితవ్యాలు అంటూ నినాదాలు చేసారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరాల పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మాతా శిశుసంరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత సి హెచ్ ఓ ఉమామహేశ్వరి హెచ్ ఈ పుష్పావతమ్మ ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పిహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ 2025 కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం..

**పల్లె వెలుగు గడివేముల..** నంద్యాల జిల్లా గడివేముల మండల స్థానిక మహిళా మండలి నందు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్ రెడ్డి ,మరియు ఏపీఎం. నాగరాజు ఆధ్వర్యంలో ప్రక ృతి వ్యవసాయంపై మండలస్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహారధాన్యాలు, కూరగాయాలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రక ృతి వ్యవసాయం కొరకు నిధులు కేటాయించిందని, తద్వారా గ్రామాల్లో రైతులు ప్రక ృతి వ్యవసాయంపై అసక్తి చూపాలని ఏవో కోరారు. ప్రక ృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య విలువలు పెంచుకోవాలని , నేల వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు. ఏపీఎం. నాగరాజు మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారుచేసుకోవడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం రాజశేఖర్ అను రైతు ప్రక ృతి వ్యవసాయంలో సాగు చేసిన దిగుబడులు గురించి తెలిపారు.

మస్టర్ ట్రైనర్ లత, మరియు మౌనిక పి యం డి స్ గురించి ఎప్పుడూ వేసుకోవాలి వేసుకోవడం వల్ల ఉపయోగాలు రైతులకు వివరించారు ,అలాగే యాక్షన్ ప్లాన్ లో చిన్న సంఘాల సభ్యులను 5 కేటగిరీలాగా విభజిస్తూ అందులో సి. 1 కేటగిరిగా ప్రక ృతి మరియు రసాయన వ్యవసాయం చేసే రైతులుగా ,సి. 2 కేటగిరి ప్రక ృతి వ్యవసాయం చేయాడానికి ముందుకు వచ్చె రైతులుగా, సి. 3 పూర్తిగా రసాయన వ్యవస్థాయం చేసేవారిగా, సి. 4 వ్యవసాయముతో సంబంధం లేకుండా ఇతర వ ృత్తులు చేసుకునే వారిని, చివరగా సీ. 5 వ్యవసాయ కూలీ రైతులు గా గుర్తించి వారితో ప్రక ృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లే ప్రక్రియల గురించి వివరించారు లత . అలాగే పూర్తిగా ప్రక ృతి వ్యవసాయం చేసే వారిని సీడ్ టు సీడ్ రైతు గా పరిగణించి వారికి పండించిన పంటలకు మార్కెటింగ్ కోసం సర్టిఫికెట్ కూడా ఇస్తాము అని తెలిపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది ప్రభావతమ్మ, రాజశేఖర్,, రైతు సేవా కేంద్రం సిబ్బంది , మహిళా సమాఖ్య సీసీలు చెన్నయ్య, మహబూబి, మండల మహిళా సమైక్య అకౌంటెంట్ సరస్వతి, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎల్లమ్మ, వెలుగు వివోఏలు పాల్గొన్నారు.




## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కోదండరామయ్యకు పట్టు వస్త్రాలు

**-టీటీడీ లాంచనాలతో స్వాములవారికి 108 పట్టు వస్త్రాలు సమర్పణ**

**-పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామదాసు వెంకట్**



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 7** ఆంధ్ర భద్రాద్రిగా వెలసిన ఒంటిమిట్ట కోదండరామయ్య బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సీతారాముల కళ్యాణం జరగనుంది.ఏప్రిల్ 10న మధ్యాహ్నం 2 గంటలకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో టీటీడీ లాంఛనాలతో సీతారాముల కళ్యాణానికి 108 పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.గత ఆరు సంవత్సరాలుగా సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నట్లు పద్మశాలియ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామదాసు వెంకట్ తెలిపారు.పద్మశాలీల ప్రముఖులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకట క ృష?య్య,కార్యదర్శి బొడిచర్ల శివయ్య,కోశాధికారి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## దానాలలో కెల్లా రక్త దానం గొప్పది జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి




**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 7 పల్లె వెలుగు** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని జిల్లా కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లో సోమవారం రక్తదాన శిబిరాన్ని జ్యోతి వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు వందలాది మంది యువకులు రావడం అభినందనీయమన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు. జిల్లా సహకార అధికారి ఏ . శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ సహకార సంవత్సరం"గా ప్రకటించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసాదరావు, డిసిఎంఎస్ బిఎం వి. ఎస్. క ృష?మోహన్, సిబ్బంది సుధాకరరావు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## అడవి పంది మాంసంతో పట్టుబడిన నిందితులు. కోర్టులో హాజరు.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 07 పల్లె వెలుగు** అడవి పంది మాంసంతో ఇద్దరు నిందితుల ను ఆళ్లగడ్డ కోర్టులో హాజరు పరిచినట్లు రుద్రవరం అటవీరేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సెక్షన్ పరిధిలోని 6 వ తేదీ మధ్యాహ్నం లోతు వంక సమీపంలో అడవి పంది మాంసముతొ పట్టుబడిన రుద్రవరం గ్రామానికి చెందిన ఇద్దరు ముద్దాయిలు కేశబోయిన సాంబ శివ రావు , కేశబోయిన చిన్న మల్లేష్ లను డిడి పిటినంద్యాల వారి ఆదేశాల మేరకు సబ్ డిపో శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సూచనలతో ఈ దినము 7 న ఆళ్లగడ్డ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడం జరిగింది. ఇందులో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,మూర్తుజా వలి, ఢీ వనిపెంట సెక్షన్ ఆఫీసర్ రామక ృష, బీట్ ఆఫీసర్, సురేంద్ర గౌడ్ ప్రొటెక్షన్ వాచర్ సంజీవ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం పదిలం



**కొత్తపల్లి- పల్లె వెలుగు** ప్రక ృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి, ఏఓ మహేష్లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ఏపీసీఎన్ఎఫ్ స్టాలు ఏపీసీఎన్ఎఫ్ యూనిట్ ఇన్చార్జీ రాజునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ నందు ప్రక ృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయాలు, మామిడి కాయలు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటల ద్వారానే నేల ఆరోగ్యం, వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారానే మానవాళి ఆరోగ్యంగా ఉండగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో మహిళా మండల సమాఖ్య ఏసీ పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి.

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 07 పల్లె వెలుగు:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీవో భాగ్యలక్ష్మి, సర్పంచ్ బైరివిజయలక్ష్మి, ఎంపీపీ బాలస్వామి అన్నారు. సోమవారం రుద్రవరం మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి, పెద్దమ్మబైలు, సంత మార్కెట్, హై స్కూల్, ప్రధాన కూడలి లలో చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో అధిక ఉషో?గ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు మంచినీరును విరివిగా తాగాలన్నారు. అలాగే ఈ ప్రాంతాలలో ఎక్కువ శాతం పనుల నిమిత్తం వస్తుంటారని చలివేంద్రాలలో ఉన్నటువంటి నీటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సుబ్బారావు, వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం, కార్యదర్శులు, గోపాల్, మల్లికార్జున్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 11న అంగరంగ వైభవంగా.. కోదండరాముడి కళ్యాణోత్సవ ఏర్పాట్లు..!





## టిటిడి, జిల్లా అధికారుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 : పల్లె వెలుగు:** అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యానోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు.. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ స. శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విషు?వర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి విజిలెన్స్ ఎస్పీ హర్షవర్ధన్ రాజులు మాట్లాడుతూ.. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్%ఃడ% సెక్యూరిటీ అధికారులు సంపూర? సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర? సహకారాలు అందిస్తామన్నారు. ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన :అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,






జిల్లా ఇంచార్జి మంత్రి సమవుతా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ?ంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఐ%ఃడ%పీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాచీన సంగమేశ్వరాలయంలో విద్యుత్ పునరుద్ధరణ



**కొత్తపల్లి– పల్లె వెలుగు:** మండలంలోని సప్తనది సంగమేశ్వరాలయం కృషా?జలాలనుంచి పూర్తిగా బయటపడింది. దీంతో ఆలయంలో భక్తుల పూజలు మొదలయ్యాయి. కాగా ఆలయంలో విద్యుత్ లేకపోవడంతో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘునామ శర్మ విధ్యుత్ శాఖ వారితో ఎగువ నుంచి ప్రాచీన ఆలయానికి సోమవారం విద్యుత్ పునరుద్ధరణ చేయించారు. దీంతో వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన చెప్పారు. గరాలేయంలో, ముఖ మండపంలో, ఆలయ ప్రాంగణంలో విద్యుత్ పునరుద్ధరణ చేశారు

# శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఉత్సాహంగా గిరక బండ్ల పోటీలు



**సి బెలగల్ పల్లె వెలుగు::** సి బెళగల్ మండలంలోని మారందొడ్డి గ్రామంలో శ్రీరామనవమి పండగ సందరరేగా సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఎద్దుల బండి గిరకలాగు పోటీలు వైభవంగా నిర్వహించారు ఈ పోటీలో ఎనిమిది జతల ఎద్దులు పాల్గొనగా నాలుగు జతలు ఎద్దులు బహుమతులు గెలుచుకున్నాయి ఇందులో గెలిచిన ఎద్దుల యజమానులకు ఆలయ కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు మొదటి బహుమతిగా గుడికల్లు చాకలి మల్లయ్య ఎద్దులు జత గెలవగా వాటికి 15 వేల రూపాయలు మొదటి బహుమతి జిక్రియ విషు?వర్ధన్ రెడ్డి అందజేశారు రెండవ బహుమతి గెలుపు పొందిన ఎద్దుల జతకు పదివేల రూపాయలు బోయ చంద్ర మూడవ బహుమతి గెలుపొందిన ఎద్దుల జతకు 5000 రూపాయలు చాకలి మల్లికార్జున నాలుగో బహుమతిగా గెలుపొందిన ఎద్దుల జతకు బి గోవిందు లు అందజేశారు ఈ బహుమతులు ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకీ సేవ



**మహానంది, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు:–** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు పల్లకీ సేవను సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం భక్తుల శివనామస్మరణ నడుమ ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకురాలు దేవిక,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి.

### ఎంపీడీవో మహబూబ్ దౌల..



**మహానంది, ఏప్రిల్ 07 పల్లె వెలుగు:** అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... గాజులపల్లె గ్రామంలోని సిఎస్ సి ఆధార్ సెంటర్లో ఈనెల 8,9,10,11 వ తేదీ లలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలనుండి 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లల కొత్త ఆధార్ నమోదును తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2011 నుండి 2016 వరకు మంజూరు చేసిన ఆధార్ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.

# దరఖాస్తులపై చట్ట పరిధిలో పరిష్కారం మార్గం చూపండి : జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం జిల్లా ఏప్రిల్ 7 పల్లె వెలుగు:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన దరఖాస్తులను చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ అధికారులకు ఆదేశించారు. స్థానిక పోలీస్ కానారేన్స్ హాల్లో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజలతో పి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై ఇక్కడికి అక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**డోన్, పల్లె వెలుగు: ఏప్రిల్ 07** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందరరేగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు జరిగిన అభినందన సభలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవింద రెడ్డి వారి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి రెడ్ క్రాస్ కు సేవలు అందించినందుకు గాను మరియు ప్రతి సంవత్సరము మహాశివరాత్రి పర్వదిన శుభ సందరరేగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గుర్తింపుగా ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ అధికార ప్రతినిధి కొచ్చేరువువెంకటేశ్వర్లుకు మంత్రివర్యులు టీజీ భరత్ పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజ్ మరియు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అభినందించి సేవా సర్టిఫికెట్ అందించడమైనది.

# వచ్చేది మన ప్రభుత్వమే.. ధైర్యంగా ఉండండి మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా



## నూతన కార్యవర్గ సమావేశంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె ఏప్రిల్ 7పల్లె వెలుగు:** ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వచ్చేది మన వైసీపీ ప్రభుత్వమేనని కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని వైసిపి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కోవెలకుంట్ల లోని వీఆర్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో వైసిపి నూతన కార్యవర్గ నియామకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు కార్యక్రమానికి ముఖ్య నేతగా హాజరైన మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను నియమించారు. అనంతరం వారి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వము ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయి ప్రజల వ్యతిరేకత మూట కట్టుకొని ప్రజలు నమ్మకాన్ని కోల్పోయింది అన్నారు.

**నా రాజకీయ జీవితంలో ఏనాడు ఇటువంటి ప్రభుత్వాన్ని చూడలేదు..** నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు ఇటువంటి అరాచకమైన ప్రభుత్వాన్ని చూడలేదని రామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు పోటీ చేసి రెండుసార్లు గెలిచి రెండుసార్లు ఓడిపోయానని, నా సోదరుడు రాంభూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆరు దఫాలు ఎమ్మెల్యే ఎన్నికలను , రెండుసార్లు ఎంపీ ఎన్నికలను ఎదుర్కొన్నానని, అయితే ఎన్నికల అనంతరం ఏర్పడిన ప్రభుత్వాలు ఎప్పుడు కూడా ఇంతటి అరాచకమైన పాలన అందించలేదని, అటువంటి పాలనను ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నానని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీ పార్టీ కార్యకర్తలను నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి మీద దాడులు చేయడం, అనవసరమైనటువంటి సెక్షన్లు పెట్టి కేసులు బనా యించడం జరుగుతున్నదని, పెద్ద కొప్పెర్ల గ్రామంలో ఒక ముస్లిం మైనార్టీ సోదరున్ని గ్రామంనుండి వెళ్లగొట్టారని ఇలాంటివి కోవెలకుంట్ల మండలంలోని ప్రతి గ్రామంలో జరుగుతున్నాయని మీరెవరు అధైర్యపడవద్దని మీకు అండగా నేనున్నానని మీరు ఏ సమయంలోనైనా వచ్చి నన్ను కలవచ్చని కార్యకర్తలకు ధైర్యం నింపారు

**కోవెలకుంట్ల లో అడ్డు అదుపు లేని అరాచకాలు** కోయిలకుంట్ల పట్టణంలో టిడిపి అనుచరులు నాయకుల అరాచకాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వీధి వీధి నా పేకాట జరుగుతున్నదని ఈ పేకాట, వ్యభిచారం లాంటి అసాంఘిక కార్యక్రమాలు మంత్రి అండదండలతోనే నడుస్తున్నాయని పేకాట ఆడేందుకు ఆళ్లగడ్డ జమ్మలమడుగు ప్రాంతాల నుండి జూదరులు వస్తున్నారని విమర్శించారు. కోయిలకుంటలో ఎవరైనా ఇల్లు నిర్మించుకోవాలంటే పునాదులలో వేసుకునే మట్టి ని తీసుకువచ్చే టిప్పర్లు ట్రాక్టర్ల పై డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో కర్రా సుబ్బారెడ్డి చల్లా రామకృషా?రెడ్డి ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు పేదలకు ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని అయితే ఇక్కడి టిడిపి అనుచరులు పేదలకు ఇచ్చిన స్థలాలను కబ్జా చేసి ఇతరులకు విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారని అయితే మీరు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని మన ప్రభుత్వము అధికారంలోకి రాగానే బుల్డోజర్లు పెట్టి వాటిని కూల్చివేసి నష్టపోయిన మీకు అప్పగిస్తామని భరోసా ఇచ్చారు.

**మన నాయకుడినిలో నూతన జగన్ను చూస్తారు** మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలో కార్యకర్తలకు భరోసానిచ్చే నూతననాయకున్ని చూస్తారని గతంలో మాదిరి కాకుండా కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు జగన్ 2.0 చూస్తారని ఈ విషయాన్ని స్వయంగా మన నాయకుడే నాతో అన్నారని చెప్పారు

**బాబుకు ప్రజలను మోసం చేయడమే అలవాటు**



ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడమే అలవాటుగా ఉందని ఇది ఇప్పుడు కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేస్ లోనూ, అనంతరం ఏర్పడిన నవ్య ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రజలను మోసం చేయడమే బాబు అలవాటుగా పెట్టుకున్నారని ఎన్నికల ముందు ప్రజలకు హామీలు ఇవ్వడం గెలిచి ప్రభుత్వం లోకి వచ్చినాక వాటిని అమలు చేయకుండా ప్రజలను ముంచడం ఇది చంద్రబాబుకు అలవాటేనని మాజీ శాసనసభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరము పార్టీ కోసం కష్టపడి పనిచేసి మన నాయకున్ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోయిలకుంట్ల మండలం కన్వీనర్ నాగార్జున రెడ్డి, హుస్సేన్ రెడ్డి ఎల్వి సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి ప్రతాపరెడ్డి చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, చిక్కేపల్లి రామకృషా?రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు



# ఈ - శ్రమ్ పోర్టల్ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి సారా మార్గరేట్**
**-7 నుంచి 17వ తేది వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు**

ఆత్మకూరు, ఏప్రిల్ 7 పల్లె వెలుగు ప్రతి వ్యక్తికి, ఆ కుటుంబానికి ఆసరగా ఉండేందుకు కార్మిక శాఖ అందిస్తున్న ఈ పోర్టల్ను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను పొందాలని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి పి.సారా మార్గరేట్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా కార్మికులు తమ పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు పొందేందుకు ఈనెల 7 నుంచి 17వ తేది వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కార్మికుడికి ఈ -శ్రమ పోర్టల్ గురించి అవగాహన కల్పించి ఏవిధంగా సమోదు చేసుకోవాల్లో ఈ శిబిరాల్లో వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పోర్టల్లో తమ పేర్లు నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి ఏ విధంగా లబ్ధి పొందవచ్చో వివరిస్తామన్నారు. సమోదు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా అసంఘటిత కార్మికుడై ఉండి 16 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. సమోదు కోసం ఆధార్, కార్డు పాన్, కార్డుబ్యాంకు పాస్ బుక్ ఆధారతో అనుసంధానించిన మొబైల్ నంబర్ ఉండాలన్నారు. ఈ - శ్రమ్ లో పేరు నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వ సామాజిక బాధ్యత, సంక్షేమ పథకాలకు అర్హులన్నారు. ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద రూ 5 లక్షల వార్షిక ఆరోగ్య కవరేజ్, అత్యవసర పరిస్థితులు, ప్రక ృతి విపత్తుల సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం, భవిషత్ లో వివిధ ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఈ - శ్రమ్ పోర్టల్లో



అగ్రిగేటర్లు తమ వద్ద పనిచేసే వారి పేర్లు నమోదు చేయించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు ఆత్మకూరు కార్మిక శాఖ కార్యాయాన్ని సంప్రదిస్తే వివరాలు తెలియజేయడంతో పాటు ఈ పోర్టల్లో పేరు సమోదు చేస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సదవకాశాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన అనంత అర్బన్ ఎమ్మెల్యే




అనంతపురం అర్బన్ ఏప్రిల్ 7 పల్లె వెలుగు అనంతపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లబ్దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన మొత్తం 18 మందికి గాను 20 లక్షల రూపాయలు సహాయం అందినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడింది 10 నెలలకు కాలంలో కోటి రూపాయల వరకు అర్బన్ నియోజకవర్గంలో సీఎం ఆర్ఎస్ నిధులు అందాయని తెలియజేశారు.

# రైతు సంబరాలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి



## పసుపలలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు

బనగానపల్లె ఏప్రిల్ 7 పల్లె వెలుగు శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సంబరాలను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రారంభించారు. పసుపుల గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంబరాల్లో భాగంగా రాష్ట్ర , అంతరాష్ట్రస్థాయి. వ ృషభరాజములు బల ప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ప్రారంభించడానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యార. ముందుగా గ్రామానికి చేరుకున్న బిసి రాజారెడ్డికి టిడిపి నాయకులు , కార్యకర్తలు , గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దారి పొడవున బిసి రాజారెడ్డి పై పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు . అనంతరం బిసి రాజారెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో రైతులు , గ్రామస్తులందరూ కలిసికట్టుగా రైతు సంబరాలు ఏర్పాటు చేయడం ఆనందదాయకం అన్నారు. ఆయా గ్రామాల్లో కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ గ్రామాలను అభివ ృద్ధి చేసుకోవాలన్నారు. ఒకప్పుడు పండుగ వచ్చిందంటే పల్లెల్లో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేదన్నారు. ప్రస్తుతం పసుపులలో అలాంటి వాతావరణం కనిపించిందన్నారు. గ్రామంలో బండలాగుడు పోటీలతో పాటు, ట్రాక్టర్ రివర్స్ పందెం , గుండు పందెం , కబడ్డీ పోటీలు ,, లేడీస్ కుర్చీ పందెం , మహిళలకు తాడాట , తదితర పోటీలను ఏర్పాటు చేసి ఉత్సవాల్లో గ్రామస్తులందరిని భాగస్వాములు అయ్యేలా చేసిన రైతు సంఘం, టిడిపి నాయకులను , కార్యకర్తలను బిసి



రాజారెడ్డి అభినందించారు. గ్రామంలో రైతు సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు . అనంతరం గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో , ఆంజనేయ స్వామి ఆలయంలో బిసి రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బండలాగుడు పోటీలో మొదటి స్థానంలో నిలిచిన వ ృషభరాజములకు ప్రథమ బహుమతి ఎళీళీ రూ . 50,000 రెండో బహుమతి రూ. 40000 ‘. మూడవ బహుమతి రూ. 30 వేలు , నాలుగవ బహుమతి రూ .20,000 ఐదవ బహుమతి రూ. 10000 , ఆరో బహుమతి రూ..5000 చొప్పున అందజేయనున్నట్లు రైతు సంఘం వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భూషన్న , షేక్షావలి , బాల నాయుడు , వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రామక ృష? , టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు. రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి





కడప చీప్ బ్యూరో ఏప్రిల్ 7 పల్లె వెలుగు అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంబేపల్లిలోని యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మరణించారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయలవ్వగా ఆసుపత్రికి తరలించారు. పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్కు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా



## ముత్యాల తలంబ్రాలలో జరిగిన కళ్యాణం

పల్లె వెలుగు ఏప్రిల్ 07 డోన్ మండలం కమలాపురం గ్రామంలో సీతారాముల కళ్యాణం చూసేందుకు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామనవమి అనగానే గుర్తుకొచ్చే ఊరు కమలాపురం గ్రామం. ఆ గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను మూడు రోజులుగా చేసుకుంటారు.

శ్రీరాముడు హిందూ మతంలో అత్యంత పవిత్రమైన వ్యక్తి ఆయనను ఆదర్శ పురుషుడిగా, ధర్మం, నీతి, సత్యం, మరియు పరాక్రమం యొక్క పతి రూపంగా భావిస్తారు. ఆయన రామాయణంలో కథానాయకుడిగా, దశరథుని కుమారుడిగా అయోధ్యకు రాజుగా ప్రసిద్ధి చెందాడు. హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ శ్రీరాముడు వసంత రుతువుల్లో చైత్ర శుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నాము 12 గంటల వెళలో త్రేతా యుగంలో జన్మించాడు, ఆ మహనీయుని జన్మ



దినమున ప్రజలు పండుగగా జరుపుకుంటారు. 14 సంవత్సరములు అరణ్యవాసము రావణ సంహారము తరువాత శ్రీ రాముడు సీత సమేతంగా అయోధ్యలో పట్టాభిషే క్తైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడి జరిగినదని ప్రజల విశ్వాసము, శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది.

## నాగార్జున రెడ్డి ఆత్మశాంతికి ప్రత్యేక పూజలు



బనగానపల్లె ఏప్రిల్ 7 పల్లె వెలుగు స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి ఆత్మశాంతికై ఆయన తల్లిదండ్రులు కాటసాని రామిరెడ్డి తల్లి జయమ్మ సోమవారం రవ్వలకొండ శ్రీ బాలఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి జ్ఞాపకార్థం మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి




ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 7 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం మండల రెవెన్యూ సర్వేయర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి ప్రారంభించారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమని ఈ సందర్భంగా వారందరినీ అభినందించారు . అనంతరం ఆళ్లగడ్డ తాలూకా సర్వేయర్ల సంఘం అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ వేసవి కాలంసందర్భంగా ఆయా గ్రామాల నుండి రెవెన్యూ కార్యాలయానికి తమ సమస్యలు,అర్జీలు ఇవ్వడానికి వచ్చే రైతులు,మరియు,ప్రజలకు, దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రతి సంవత్సరము వేసవికాలంలో సర్వేయర్లసంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మార్వో జ్యోతిరత్న కుమారి ప్రారంభించారని సర్వేయర్ రవి ప్రకాష్ తెలిపారు. వచ్చిన వారందరికీ మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి బ్రహ్మయ్య సీనియర్ అసిస్టెంట్ రాముడు విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న ,వీఆర్వోలు గోవిందరెడ్డి, సంజీవ రాయుడు, రామక ృష?, ఓబులేసు, గుమ్మన్న పరమేశ్వర్ రెడ్డి,హసన్ రాధమ్మ,జయ వెంకటరమణ, కంప్యూటర్ ఆపరేటర్స్ శివ షేక్షావలి సర్వేర్ అసిస్టెంట్ అమీర్ భాష అటెండర్లు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో శాంతి భద్రతల సంరక్షణకు రాజీ లేకుండా పని చేస్తా... సీఐ యుగంధర్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 7 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ టౌన్ సి.ఐ . యుగంధర్ తెలిపారు. ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా సోమవారం సిఐ యుగంధర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు తాను ఆళ్లగడ్డ టౌన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో శాంతిభద్రతల సంరక్షణకు తమ వంతు క ృషి చేస్తామని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ద ృష్టికి తీసుకొని రావాలని సీ ఐ యుగంధర్ వివరించారు.

**నూతన సీఐ కి సిబ్బంది స్వాగతం..** ఆళ్లగడ్డ టౌన్ సిఐగా కడప జిల్లా ప్రొద్దుటూరు నుండి బదలిపై వచ్చిన యుగంధర్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐలు షేక్ నగీన, జయప్ప, పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం ఏప్రిల్ 7( పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (07.04.2025) శ్రీ యం. విజయ గురుదత్త మరియు వారి బ ృందం, హైదరాబాద్ వారిచే భరతనాట్యం న ృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు




చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భరతనాట్యం న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, వినాయక కౌత్వం, శివాష్టకం, శివపంచాక్షరీస్తోత్రం, దేవీస్తుతి తదితర గీతాలకు విజయ, అవంతిక, దేవిక, భవ్యశ్రీ, లక్ష్మిప్రియ, రక్షిత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా 60 నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## బుగ్గ రాముడు ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

బండి ఆత్మకూరు ప్రతినిధి :: ఏప్రిల్ 07 పల్లె వెలుగు బండి ఆత్మకూరు మండలం సంతజుటూరు గ్రామం ఎస్టీ తండాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు , బుడగజంగాల రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ బుగ్గ రాముడు ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.



## కారు ప్రమాదంలో ముగ్గురు గాయాలు

పల్లె వెలుగు ఏప్రిల్ 07 డోన్ పట్టణం పాత బస్టాండ్ వద్ద ఉదయం చలం టీ స్టాల్ ముందు జరిగిన కారు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. అందులో దశరథ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినాడు. దీనిపైన గాయపడిన దశరథ్ యొక్క తమ్ముడు అయిన బలరాముడు ఫిర్యాదు మేరకు డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రమాదానికి కారణం ఆయిన కార్ డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైంది.



## అక్రమ కేసుపై ఏఎస్పీకి పిర్యాదు

నంద్యాల ప్రతినిధి,ఏప్రిల్ 07 పల్లె వెలుగు మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పుల్లయ్య యాదవ్ పై అధికార పార్టీ టీడీపీ నాయకులు అక్రమ కేసులు పెడుతున్నారని ఏఎస్పీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో అధికార పార్టీకి సంబంధించిన నాయకులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎరమంటేని ఇటుకల బట్టీలకు తరలిస్తుంటే వైఎస్ఆర్సిపి నాయకులు అడ్డుకొని అధికారులకు సమాచారం ఇస్తే అక్రమ కేసులు బనాయిస్తూ ఉండటం ఎంతవరకు సమన్యాసమని ప్రజాస్వామ్య వాదులు గ్రామంలో ఉండే ప్రజలు ఆలోచించాలని వైసీపీ నాయకులు కోరుతున్నారు. దీనిపై సోమవారం నంద్యాలలో ఏఎస్పీ జావళి కి గోపవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పుల్లయ్య యాదవ్ ఫిర్యాదు చేశారు. తమపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని,అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో బలవంతంగా అధికార పార్టీ నాయకులు తమపై కేసు నమోదు చేయించినట్లు,ఓ కాల్ రికార్డింగ్ కూడా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఏఎస్పీకి అందజేయడం జరిగిందన్నారు.

# సిసి రోడ్ వేయకుండా మట్టి తోలించి చేతులు

**దులుపుకుంటున్న సర్పంచ్ పంచాయతీ సెక్రటరీ**
**వర్షం వచ్చిన సమయంలో ఇబ్బందులు పడుతున్న మహిళలు**
**రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 7 నందవరం మండలం టి, సోమలగూడూరు గ్రామం పరిగల ప్రకాష్ రాజ్ అలియాస్ క ృపయ్య %౦/శీ% మల్లయ్య అను నేను వ్రాయునది విజేలు ఇల్లు మొదలుకొని క ృపయ్య ఇల్లు వరకు రోడ్డు బాగాలేదు దీనివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు రోడ్డు వేయాలి అంటూ గత 7 సంవత్సరాల లో అధికారులకు ఎన్నో అర్జీలు ఇచ్చాము ఇంతవరకు రోడ్డు వేయలేదు సర్పంచు మరియు పంచాయతీ సెక్రెటరీ నాయకులు కంప్లైంట్ పెట్టిన ప్రతిసారి మట్టి తోలించి చేతులు దులుపుకుంటున్నారు మొన్న కురిసిన వర్షానికి రోడ్డుమీద మోకాళ్ళ లోతు నీళ్లు ఆగాయి దీని ద్వారా ప్రజలు నడిచిపోవడానికి స్థలం లేక చాలా ఇబ్బందులు పడ్డారు గుంతలో నిండిన నీరు పక్కలో మహిళలు కూరగాయలు అమ్ముతూ ఉన్నారు మహిళలందరూ ఈ నీటిని దాటుకొని వచ్చి కూరగాయలు కొనాలి దీని వలన కూడా చాలామంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారు ఎస్సీ కాలనీలో 350 %ఎశీబంవ% ఉన్నాయి మొత్తం అందరూ ఇదే రోడ్డుపై నడవాలి మరియు వారికి సంబంధించిన వాహనాలు అన్ని కూడా ఇదే దారిలోనే పోవాలి %జుశ్రీవష్ఱశీం% ముందు అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఇదే రోడ్డుపై మీటింగులు పెట్టుకుంటూ ఉన్నారు మీటింగుల్లో ఎన్నో మాటలు చెప్పి వెళ్లిపోతున్నారు కానీ ఇంతవరకు ఒక్కరు కూడా సిసి రోడ్ వేసిన పాపాన పోలేదు, గ్రామంలో సిసి రోడ్లు అవసరం లేని చోట కూడా సిసి రోడ్లు వేస్తూ ఉన్నారు సిసి రోడ్లు వెయ్యాలి అంటూ ఒక్క అర్జి పెట్టకపోయినా నాయకులు అధికారు సిసి రోడ్లు వేస్తూ ఉన్నారు కావున మాపై దయవుంచి జిల్లా అధికారి వారు చొరవ తీసుకొని %ాజ% కాలానికి మెయిన్ రోడ్డు అయినటువంటి రోడ్ ను సిసి రోడ్డు వేయించాలని కోరుతున్నాను





# సమతా సైనిక్ దళ్ అంటే మాటలతో కాదు చేతల్లో పని చేసి చూపిస్తాం



**మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రంగయ్య**
**ఆనందబాష్పలతో కన్నీళ్లు పెట్టుకున్న కుటుంబ సభ్యులు**

**నిర్జివం అవుతున్న జాతులలో పునర్జీవం పోస్తున్న యువ నాయకుడు రంగయ్య**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 7 ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం నాగలదిన్నె లో జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపిన అక్క తమ్ముళ్ల ఆత్మహత్యల కేస్ ను ప్రతిష్టత్మాకంగా తీసుకున్న సమతా సైనిక్ దళ్ నిరంతర పోరాట ఫలితం తో దళిత మాల పరశురాముడు కుటుంబం కి దాదాపుగా ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది. అగ్రకుల అహంకారుల ఆధిపత్యం లైంగిక వేధింపులకు బలి అయిన మా జాతి బిడ్డల కోసం ఎన్ని ఒత్తిడి లు బెదిరింపులకు ఎక్కడ తల్లోగ్గకుండా నిందితులను రిమాండ్ చేయడం లో ప్రధాన పాత్ర పోషించింది. దాదాపు ఒకటిన్నర సంవత్సరం నుండి చేస్తున్న పోరాటం ఫలితంగా ప్రభుత్వం దిగొచ్చి రిలీఫ్ ఫండ్ ను ఇవ్వడం కుటుంబం లో ఆనంద భాష్పాలతో కుటుంబ సభ్యులు తబ్బిబ్బి అయ్యారు. కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని కూడా సమతా సైనిక్ దళ్ ప్రతిపధాన జిల్లా కలెక్టర్ ద ృష్టిలో పెట్టింది. కలెక్టర్ కూడా హామీ ఇచ్చారు. ఈ పోరాట పటిమ కేవలం సమతా సైనికులకె దక్కుతుంది. జిల్లా వ్యాప్తంగా అనాతి కాలం లోనే సమతా సైనిక్ దళ్ మంచి పేరు సంపాదించుకోవడం చాలా గర్వం గా ఉందని రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించే సైనికులు మాకు ఉండటం చాలా గర్వంగా ఉందని రంగయ్య తెలిపారు. మా రాష్ట్ర నాయకులు పాలేటి మహేశ్వర రావ్ పిల్లి సురేంద్ర బాబు స్పందన మర్చిపోలేమని వారి సహకారం జాతి ఎప్పటికి మరువదని తెలిపారు. మరిన్ని పోరాటాలకు యువత సమతా సైనికులు సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్



కేసముద్రం, ఏప్రిల్ 07పల్లె వెలుగు: జిల్లా విద్యాశాఖ సమగ్రశిక్ష - అలీం కో వారి సంయుక్త ఆధ్వర్యంలో కేసముద్రం మండల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా, పిఏసిఎస్ ధన్నసరి వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళీ లతో హాజరై మండలంలోని 5గురు దివ్యాంగ విద్యార్థులకు మంజూరైన 9 పరికరాలను పంపిణీ చేశారు. దివ్యాంగ విద్యార్థుల అభివ ృద్ధి పట్ల ప్రత్యేక విద్యా భోదకులు చూపే చొరవ అభినందనీయమని, వారు అందించే సేవలు ఆదర్శనీయమని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. దివ్యాంగ విద్యార్థుల యొక్క లోపాలను చూసి తల్లితండ్రులు భాదపడకుండా, వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాలను, సేవలను సద్వినియోగ పరుచుకుని వారి అభివ ృద్ధికి మనందరం క ృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే అన్ని రకాల పథకాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ మండలంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల పట్ల సమగ్ర శిక్ష ద్వారా అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని, దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్సు, గర్ల్ స్టై ఫండ్ తో పాటు రీడర్ అలవెన్సులు అందించబడుతున్నాయని ప్రభుత్వం అందించే పరికరాల కోసం ఉచిత ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపకరణాల ఉపయోగంపై వాటిని వాడే తీరు పై, తీసుకునే జాగ్రత్తల గురించి ఐఇఆర్పి వెంకట రమణ, ఉపేందర్, స్పెషల్ ఎస్జిటి కపిల్ తల్లితండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల విద్యాధికారి రూపారాణి, ఎంపిపిఎస్ కేసముద్రం హెచ్ ఎం.దేవా సింగ్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ భిక్షపతి, మెసెంజర్ భిక్షపతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చత్తిస్ ఘడ్ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి.

**ఏప్రిల్ 8న హైదరాబాదులో జరుగు ప్రజాధర్నాను జయప్రదం చేయండి.**
**సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి మధు.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 7 ( పల్లె వెలుగు ) చతిస్గఢ్ లో ఆపరేషన్ కగార్ ను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 8న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గుండాల మండలం శెట్టుపల్లిలో గ్రూప్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ మధ్య భారతంలో ఆదివాసీల పైన మతోన్మాద కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తూ వందలాది మందిని హత్యగావిస్తుందని విమర్శించారు.ఆదివాసుల పైన దాడులను, హత్యలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అటవీ ఖనిజ సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టే దాంట్లో భాగమే ఆదివాసీలపై దాడులు, హత్యాకాండలు పాల్పడుతున్నారని విమర్శించారు.వీటిని వ్యతిరేకిస్తూ సిపిఐ( ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ప్రజాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదలి రావాల్సిందిగా పిలుపు నిచ్చారు. జల్,జంగిల్,జమీన్ ఆదివాసీలదే అడవులపై పూర్తి హక్కులు వారివే. అడవులను అడవి సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై చేస్తున్న దాడులను, మారణకాండను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి నరేష్, ఇల్లందు మండల కార్యదర్శి లిపొడుగు నరసింహారావు,బచ్చల సారన్న, మల్లేష్,తప్పెట్ల రాములు,ఇర్ప రాజేష్,జనగం వాసుపాల్గొన్నారు



# ఢిల్లీ గర్జనతో కేంద్ర ప్రభుత్వంలో చలనం పట్టింది

**ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధ ృతం చేసి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం**
**-వేముల మహేందర్ గౌడ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 7 ( పల్లె వెలుగు )

బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ లో చేసిన బీసీల పోరు గర్జనతో కేంద్ర ప్రభుత్వంలో వణుకు పుట్టిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో చేసిన బీసీ గర్జనను చూసైనా కేంద్రం తన వైఖరి మార్చుకోవాలన్నారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. గర్జన చూసి కేంద్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తుందని భావిస్తే..బీసీ డిమాండ్లను పరిష్కరించకపోగా..ఎదురు దాడికి దిగడం బాధాకరమన్నారు.



ఢిల్లీ ఉద్యమ సూర్తితో బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధ ృతం చేసి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఢిల్లీలో నిర్వహించిన బీసీల ఆందోళనతో దేశం మొత్తం బీసీల గొంతుకను వినిపించి, అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చామన్నారు. ఇక బీసీ ఉద్యమాన్ని ఉధ ృతం చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేత ృత్వంలో ఏప్రిల్ చివరి వారంలో హైద్రాబాదులో 29 రాష్ట్రాల బీసీ ప్రతినిధులతో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెల రెండవ వారంలో పరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల మందితో బీసీల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించి సత్తా చాటుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జనకు 16 రాజకీయ పార్టీలు, 18 రాష్ట్రాల నుంచి 32 మంది పార్లమెంట్ సభ్యులు, 29 రాష్ట్రాల నుండి ఓబీసీ నాయకులు పాల్గొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో బీసీల పోరుగర్జనలో పాల్గొనడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బీసీల పోరుగర్జన సభకు వచ్చి మద్దతు తెలిపిన సీఎంతో పాటు మంత్రులు, వివిధ పార్టీల నేతలకు బీసీ సమాజం తరపున మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డికి ఆహ్వానం....



ప్యాపిలి ప్రతినిధి :: ఏప్రిల్ 07 పల్లె వెలుగు ప్రముఖ వైష?వ క్షేత్రం ప్యాపిలి మండలం రాచర్ల గ్రామం కొండలలో వెలసిన ప్రముఖ క్షేత్రమైన కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామక్రిష? సోమవారం ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందరేగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానించి నేటి నుండి 14.04. 2025 నుండి 13.04. 2025 వరకు స్వామివారికి నిత్య పూజలు ఉత్సవములు జరుగునని, 12వ తేదీన స్వామివారికి కల్యాణోత్సవం రథోత్సవం నిర్వహించబడునని, ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరారు. స్పందించిన మంత్రి హాజరగుదునని హామీ ఇచ్చి ఆలయ అభి వ ృద్ధికి తమ యొక్క పూర్తి సహాయ సహకారం ఉంటుందని తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలు చేస్తే ఊరుకునేది లేదు ఎస్సై సత్యనారాయణ



దొర్నిపాడు ఏప్రిల్ 7 పల్లె వెలుగు శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని దొర్నిపాడు నూతన ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు ఈ సందరేగా దొర్నిపాడు సత్యనారాయణ పదవి బాధ్యతలు చేపట్టారు ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు శాంతిభద్రతల సంరక్షణ తమ వంతు క ృషి చేస్తామని ఆయన తెలిపారు దొర్నిపాడు ఎస్సైగా ఆళ్లగడ్డ ఉయ్యాలవాడ నంద్యాల తదితర పోలీస్ స్టేషన్లో పనిచేసినట్లు బదిలీపై దొర్నిపాడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టామని ఆయన తెలిపారు ఋఋఋ ఎస్ఐ సత్యనారాయణ సన్మానించిన సిద్ధి సత్యనారాయణబిఋఋ- టిడిపి సీనియర్ నాయకులు టిడిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధి సత్యనారాయణ చేపట్టినఎస్సై సత్యనారాయణ ను మర్యాదపూర్వగా కలిశారు. పూలమాల శాలువతో సన్మానించారు. ఎస్ఐ సత్యనారాయణ ను పలువురు టిడిపి నాయకులు కలిశారు

# పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల

**ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి.**



పెద్దకడుబుర్ పల్లె వెలుగు ఏప్రిల్ 7 రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా పెద్దకడబుర్ మండలంలోని దొడ్డి మేకల, మురవాణి గ్రామాలలో ఆయన “ రైతు అవగాహన సదస్సు” ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా “యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. “వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి.” సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగాహన సదస్సు “ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిఎం శ్రీనివాస రెడ్డి, ఏ ఎస్ ఎం లింగన్న, ఎఫ్ ఎ నాగేష్,గిడ్డయ్య, %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# చిన్నారి సరయు రెడ్డి అదుతేమైన న ృత్య ప్రదర్శన



నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 07 పల్లె వెలుగు నంద్యాల పట్టణం శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన చిన్నారి సరయు రెడ్డి న ృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. శ్రీరామ నవమి సందరేగా నంద్యాల పట్టణం రైల్వే స్టేషన్ రహదారిలోని శ్రీ కోదండ రామాలయంలో సాంస్క ృతిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదండ రామాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నంద్యాల పట్టణం శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల చిన్నారి సరయు రెడ్డి సాంస్కృత కార్యక్రమాల్లో పాల్గొని చేసిన అదుతేమైన న ృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అనంతరం న ృత్య ప్రదర్శన చేసిన చిన్నారిని కమిటీ సభ్యులు మొమెంటుతో ప్రత్యేకంగా అభినందించారు.

# హంస వాహన మై దేవదేవు డు



కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 7 పల్లె వెలుగు ఒంటిమిట్ట శ్రీ కోదండరాముల బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు హంస వాహనం.. పై దేవదేవుడు కొలువుతీరి పురవీధులలో భక్తులకు దర్శనం ఇచ్చారు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి మంత్రులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందరేగా భక్తులు ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

# అమానుషం... చెట్టుకు కట్టేసి ప్రైవేట్ పార్ట్స్‌లో ఎర్ర చీమలను వదిలి రాక్షసానందం..!

కరా?టకలోని దావణగెరె జిల్లాలో అమానుష ఘటన చోటుచేసుకుంది. దొంగతనం నెపంతో ఓ బాలుడిని అతని సొంత వర్గానికి చెందినవారే దారుణంగా హింసించారు. మంగళవారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. చన్నగిరి తాలూకా నల్లూరు సమీపంలోని అస్తపనహళ్లి గ్రామానికి చెందిన హక్కీ-పిక్కీ గిరిజన వర్గానికి చెందిన బాలుడిని దొంగతనం చేశాడనే అనుమానంతో బట్టలు విప్పి అరెకా చెట్టుకు కట్టేసి దారుణంగా కొట్టారు.

# బిజెపి జెండావిష్కరించిన మండల అధ్యక్షుడు రమేష్.



**కేసముద్రం, ఏప్రిల్ 07(పల్లె వెలుగు** బిజెపి జాతీయ, రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కేసముద్రం మండలంలో ఈనెల 6 నుంచి ప్రారంభమైన బిజెపి ఆవిర్భావ దినోత్సవాలను ఈ నెల 12 వరకు నిర్వించే వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ తెలిపారు. సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణ కేసముద్రం కన్వీనర్ బోగోజు నాగేశ్వరచారి అధ్యక్షతన కేసముద్రం మండల వ్యాప్తంగా బిజెపి ఆవిరావే వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కేసముద్రం కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా రమేష్ మాట్లాడుతూ బిజెపి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రతి విజయంలో పార్టీని వెనక ఉండి నడిపిస్తున్న కార్యకర్తలకు, నాయకులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ అభిమానులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవం సందరరేగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు, న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమం ద్వారా బిజెపి పార్టీ పుట్టింది. 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్ కే అద్వానీ లాంటి మహనీయులు పార్టీ స్థాపనకు కృషి చేశారు. వారి ఆధ్వర్యంలో ఆవిరవించిన బిజెపి ఇప్పుడు కోట్ల మంది ఆశయాలను నెరవేరుస్తోందని అన్నారు. నేషన్ ఫస్ట్, పార్టి నెక్ట్, పర్సన్ లాస్ట్ అనే నినాదపు పునాదులపై నిర్మితమై, ఏకాత్మ మానవ వాదం, అంత్యోదయ ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై, దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై, అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బిజెపి రాజకీయ ప్రస్థానం ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా ఆవిరవించింది. అందుకే కార్యకర్తలుగా మనం గర్విద్దాం అని అన్నారు. రెండు ఎంపి సీట్ల నుండి మూడవ సారి అధికారంలోకి రావడానికి ఎందరో కార్యకర్తల, నాయకుల బలిదానాలు ఉన్నాయని గుర్తుచేశారు. అనుక్షణం వికసిత భారత్ కై పయనిద్దాం, ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వప్నం నవభారత నిర్మాణంలో భాగస్వాములలవుదాం అని పిలునిచ్చారు. కార్యకర్తలకు నాయకులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పార్టీ అభిమానులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కార్యాచరణ గురించి చర్చించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర పథకాల ద్వారా లబ్ధి గురించి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీల గురించి జనజాగరణ నిర్వహిస్తామని, రైతుల సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో హింస పెరిగిందని, సమస్యల పరిష్కారం కోసం మాట్లాడితే కక్ష్య సాధింపు రాజకీయాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. భారతీయ జనతా పార్టీ ఆవిరావే దినోత్సవం సందరరేగా నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టిలో చేరుతానని మహమూద్ పట్నం వాసి కాసోజు కృష?మాచారి ఆసక్తితో రాగ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ పార్టీ కండువ కప్పి ఆహ్వానిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణ కేసముద్రం కో కన్వీనర్ చెల్లగొల్ల వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకట్ రెడ్డి, బోనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు, వేముల సతీష్ రెడ్డి, మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు బచ్చు లక్ష్మీనారాయణ, మల్యాల రాములు, మంగిశెట్టి నాగయ్య, శింగంషెట్టి మధుకర్, యనమనగల్ల నవనీత్ , జుజ్జూరి వీరభద్ర చారి, పోలేపల్లి సంపత్ రెడ్డి, భాషబోయిన కుమార్, మూడవత్ అశోక్, జంగిటి అనిల్, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సన్నబియ్యం అన్నం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం / ఏప్రిల్/7/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం దామరగిద్దలో దళితవాడలో సన్న బియ్యం లబ్ధిదారుడు వైజ్యనాథ్ ఇంట్లో సన్న బియ్యం భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి. ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలనేది ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో దళితవాడల్లో సన్న బియ్యం లబ్ధిదారుడైన వైజ్యనాథ్ ఇంట్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సహ పంక్తిభోజనం చేశారు ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు. జై భీమ్. జై సంవిదన్ కార్యక్రమం పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణకై. స్వతంత్ర సమరయోధుల లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల యొక్క ప్రతిష్టాలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పండరినాథ్ రావు పటేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్ %జూఖఎం% శ్రీకాంత్ చైర్మన్ పిఎసిఎస్సి వైస్ చైర్మన్ అంజిరెడ్డి నాయకులు అనిల్ పటేల్ నారాయణ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.. నాగల్ గిద్ద మండలం దామర్ గిద్ద.లో. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు లో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే స్థానిక నాయకులు..

# పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజపేట పాఠశాలలో 200 ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాల పంపిణీ



**ములుగు జిల్లా బ్యూరో: (పల్లె వెలుగు ఏప్రిల్ 7 :** ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట లోపీఎం శ్రీ జడ్ పి హెచ్ స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోత్ బాలాజీ అధ్యక్షత న ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు అందరికి ఆంగ్ల ఉపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న చొరవ తో శ్రీ దుర్గం మల్లయ్య వెలోరే ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ దుర్గం సూరయ్య రిటైర్డ్ గేజిటెడ్ హెడ్మాస్టర్ తమ దాతృత్వం తో 32000/- రూపాయలు విలువ చేసే ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇంగ్లీషు భాష కేవలం చదువుకోవడం కోసమే కాకుండా ఏ రాష్ట్రానికి, ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా కూడా ఆంగ్ల భాష అనేది అతి ముఖ్యం. ఈ పుస్తకం తన యొక్క అనుభవాలను క్రోడీకరించి రాసిన ఈ పుస్తకము చాలా విలువైనది అన్నారు. అదేవిధంగా ఇంగ్లీషు భాష నేర్చుకుంటే ఎక్కడైనా ఏ విధంగానైనా ఉపాధి పొందవచ్చు అన్నారు.సూరయ్య విద్యార్థులను మోటివేషన్ చేస్తూ మోటివేషన్ స్పీకర్ గా కూడా చాలా అదుతేంగా ఉపన్యసించారన్నారు. వారికి ఈ సందరరేగా, పాఠశాలకు ఇంత విలువైన పుస్తకాలను అందించినందుకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ట్రస్ట్ ఫౌండర్ శ్రీ సూరయ్య మాట్లాడుతూ ఆంగ్ల భాష అందరూ నేర్చుకోవాలి దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఈ భాష ద్వారా మనం ఉపాధితో పాటు అక్కడ విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు ఇంగ్లీషు భాష నేర్చుకున్నంత మాత్రాన మాతృభాషను మరువద్దన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం ప్రతి విషయంపై అవగాహన పట్టు సాధించాలంటే ప్రతి పుస్తకాన్ని అభ్యసించాలి, నేర్చుకోవాలన్నారు. ఈ పుస్తకాన్ని పాఠశాల స్థాయిలో నేర్చుకునేంత విధంగా సులభతర పద్ధతిలో తయారుచేసిన అదుతేమైన ఇంగ్లీషు గ్రామర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సుమతి మేడం తదితరులు పాల్గొన్నారు ......

# కంచ గచ్చిబౌలి భూముల వివాదం పై మంత్రుల కీలక సమావేశం,




**అంబేద్కర్ సచివాలయం: ఏప్రిల్ 7 ( పల్లె వెలుగు** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ సమావేశం సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. సబ్ కమిటీతో హైదరాబాద్ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం ( యు హెచ్ టి ఏ ), పౌర సంఘాల ప్రతినిధులు సమావేశమై పలు డిమాండ్లను మంత్రుల కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వాటి ముఖ్యాంశాలు ఇవీ: హెచ్ సి యు క్యాంపస్ నుండి పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలి, నిషేధాజ్ఞలను వెనక్కి తీసుకోవాలి. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలి. ఇప్పటికీ పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి. కేంద్ర సాధికార కమిటీ క్యాంపస్ను సందర్శించే ముందు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిలో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వే నిర్వహించడానికి నిపుణులైన అధ్యాపకులు, పరిశోధకులకు అనుమతి ఇవ్వాలి. పైన పేర్కొన్న తక్షణ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమావేశానికి హాజరు కాలేదని యు హెచ్ టి ఏ , సివిల్ సొసైటీ ప్రతినిధులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. పైన పేర్కొన్న తక్షణ డిమాండ్లు నెరవేర్చిన తర్వాతే విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మంత్రుల కమిటీ నిర్వహించే సమావేశానికి హాజరవుతారని వారు తెలిపారు. అదేవిధంగా %ఖనూూ%, సివిల్ సొసైటీ ప్రతినిధుల డిమాండ్లను పరిశీలించిన తదుపరి త్రిసభ్య మంత్రుల కమిటీ ఇలా పేర్కొంది: ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, పేర్కొన్న 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల పహారా తప్పనిసరి క్యాంపస్ లోని మిగిలిన ప్రాంతాల నుండి పోలీసులను ఉపసంహరించుకోవాలనే అంశం గురించి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు ప్రభుత్వం నుంచి లేఖ రాస్తాము. విద్యార్థులు, వసతి గృహాల భద్రత గురించి వీసీ హామీ ఇచ్చిన తర్వాత, 400 ఎకరాల్లో మినహా, క్యాంపస్ నుండి పోలీసులను ఉపసంహరించుకుంటాం. విద్యార్థులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలనే డిమాండ్కు సంబంధించి, %ఎజఖ విద్యార్థులపై దాఖలైన కేసుల పట్ల సానుభూతితో కూడిన దృక్పథానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రుల కమిటీ హామీ ఇస్తోంది. అంతే కాకుండా, సాధ్యమైనంత త్వరగా కేసుల ఉపసంహరణకు పోలీసు, న్యాయ శాఖలతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటాం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో ఉంచుకుని, తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు, విద్యార్థులు సహా ఎవరిని 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేము. విద్యార్థులు కోరిన విధంగా యూనివర్సిటీని సందర్శించడానికి కమిటీ అనుకూలంగా ఉంది, కానీ సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతున్న దృష్ట్యా న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికిప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి మంత్రుల బృందం రాలేదు. అయితే ఈ విషయంపై విద్యార్థుల సూచనలు, సలహాలు వినడానికి మంత్రుల కమిటీ సిద్ధంగా ఉంది. ఈ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర? దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్కుమార్, ఎన్ ఏ పి ఎం, వి.సంధ్య, డబ్ల్యూ టి జేఏసీ కె.సజయ, డబ్ల్యూటీ జేఏసీ , ఇమ్రాన్ సిద్ధిఖీ, సి డబ్ల్యూ ఎస్ -ఇండియా తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లికార్జున స్వామి మహా రథోత్సవం,

## కర్నూలు జిల్లా వైయస్సార్ ప్రధాన కార్యదర్శి వై ప్రదీప్ రెడ్డి



**కౌతాళంపల్లె వెలుగు ఏప్రిల్ 7** కౌతాళం మండల పరిధిలోని బదినేహల్ గ్రామంలో వెలసిన పార్వతీ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించు కోవటం జరిగింది. శ్రీరామనవమి పండుగ సందరరేగా నిన్న శ్రీ మల్లికార్జున స్వామి,పార్వతీ దేవి కళ్యాణం అనంతరం సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి వారి మహా రథోత్సవం సందరరేగా స్వామి వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ధర్మకర్తలు సమక్షంలో రథోత్సవంలో పాల్గొన్నారు



# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలి

## - హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ పోరిక రవీందర్, డాక్టర్ ఎం శ్రావణ్ కుమార్



**ములుగు జిల్లా బ్యూరో,ఏప్రిల్ 07:(పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికితీయాలని హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ పోరిక రవీందర్, డాక్టర్ ఎం శ్రావణ్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం సన్రైజర్స్ హై స్కూల్లో జరిగిన ఫుల్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ పోరిక రవీందర్, డాక్టర్ ఎం శ్రావణ్ కుమార్ లు హాజరై ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు.విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక అంశాలను వెలికి తీస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్న సన్రైజర్స్ హై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రాధాన్యత తెలుసుకోవడానికి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడుతుందని అన్నారు.విద్యార్థు లు తయారుచేసి ప్రదర్శనకు పెట్టిన వివిధ రకాల ఆహార పదార్థాలను రుచి చూసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెట్టెం రాజు,వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

## ప్రజావాణికి 35 దరఖాస్తులు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్07( పల్లె వెలుగు )** ములుగు జిల్లాలోని పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటకు నిప్పు పెట్టిన దుండగులు..


## -రామకృష్ణాపూర్ లో 2వేల మామిడి చెట్లు దగ్ధం సుమారు 30 లక్షల ఆస్తి నష్టం



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 7 ( పల్లె వెలుగు )** వెంకటాపూర్,( రామప్ప) మండలంలోని పంట చేతికి వచ్చే దశలో మామిడి తోట అగ్నికి ఆహుతయింది. గుర్తు తెలియని వ్యక్తులు తోటకు ఒక మూలన నిప్పంటించడంతో మంటలు చెలరేగి మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ రామకృషా?పూర్ పరిధిలో గల మామిడి తోట సోమవారం మధ్యాహ్నం జరిగిన సంఘటనలో సుమారు 2వేలకు పైగా మామిడి చెట్లు కాలిపోయాయని రైతు మొకిరాల తిరుపతిరావు తెలిపారు. గ్రామస్తులు, రైతు తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో మామిడి తోట సమీపంలోకి కొంతమంది వ్యక్తులు వచ్చి వెళ్లారని, అటువైపు నుంచి క్రమంగా మంటలు రావడం చూసి మంటలను ఆర్పి వేసేందుకు గ్రామస్తులను సహాయంగా తీసుకుని వచ్చేందుకు వెళ్లగా అప్పటికే మంటల ఉధృతి పెరిగి పంట ధ్వంసం అయిందని తెలిపారు. దీనిలో 2000 పైగా చెట్ల తో పాటు డ్రిప్ పైపులు కాలిపోయాయని అన్నారు. దీంతో సుమారు 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతు కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతు తెలిపారు.

# ప్రజలను ఆగం చేసిన అకాల వర్షం.





**కేసముద్రం, ఏప్రిల్ 07(పల్లె వెలుగు** సోమవారం కురిసిన అకాల వర్షం ప్రజలను తీవ్రంగా నష్ట పరిచింది. కొన్ని చోట్ల వడగండ్లతో కూడిన వర్షంతో పలు చోట్ల ప్రధాన రహదారిపై చెట్లు కూలిపోయాయి. కొన్ని విద్యుత్ తీగలపై పడడంతో పలు గ్రామాల్లో అంధకారం అలముకుంది. కొన్ని గ్రామాల్లో ఇండ్లపై కప్పులు, రేకుల గాలికి కొట్టుకుపోయాయి. రోడ్లపై పడిన వృక్షాలను ఎస్ఐ మురళీధర్ రాజ్ జెసిబి సాయంతో తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. అకాల వర్షంతో మొక్కజొన్న రాశులు తడిసిపోయాయి.

# హెచ్ సి యు లో పోలీసు బలగాలు ఉపసంహరణ పై ప్రభుత్వం కీలక నిర్ణయం



**సచివాలయం న్యూస్: ఏప్రిల్ 7 ( పల్లె వెలుగు )** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పోలీసు బలగాల మోహరింపుపై తెలంగాణా ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. హెచ్ సి యు లో పోలీసు బలగాలను ఉపసంహరిస్తున్నామని, సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలంటూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బీజే రావుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొద్దిసేపటి క్రితం ఓ లేఖ రాశారు. కంచె గచ్చిబౌలి సమస్యపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర? దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్కుమార్, ఎన్ ఏ పి ఎం , వి.సంధ్య, డబ్ల్యూటీ జేఏసీ %--% కె.సజయ, డబ్ల్యూటీ జేఏసీ , ఇమ్రాన్ సిద్ధిఖీ, సి డబ్ల్యూ ఎస్ -ఇండియా తదితరులు పాల్గొని యూనివర్సిటీలో మోహరించిన పోలీసు బలగాలను ఉపసంహరించుకోవాలని మంత్రుల బృందానికి వినతిపత్రం సమర్పించారు. ఈ విజ్ఞప్తిపై మంత్రుల సబ్ కమిటీ సానుకూలంగా స్పందించింది. సబ్ కమిటీ ఛైర్మెన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధ్యాపకులు, రిజిస్టార్ గతంలో చేసిన విజ్ఞప్తిని క్రోడీకరిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు లేఖ రాశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com